01ATP12F_01ATP12F.qxd 12-10-2025 PM 10:25 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 13 అక్టోబర్ 2025 పేజీలు : 04

- 20 ఏళ్ల పంచాయతీ కార్యదర్శుల నిరీక్షణకు తెర దించింది
- ఇది గ్రామాభివృద్ధి కోసం పనిచేసే ప్రభుత్వం.. ఎమ్మెల్యే పరిటాల సునీత
- తాజాగా ప్రభుత్వ నిర్ణయంపై పంచాయతీ కార్యదర్శుల హర్షం
- ఎమ్మెల్యే సునీత సమక్షంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం

కూటమి ప్రభుత్వం ఎప్పటికీ ఉద్యోగుల పక్షాన ఉంటుంది

సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

రాప్తాడు, అక్టోబర్ 12 ప్రభాతవార్త

20 ఏళ్లుగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వం శుభవార్త చెప్పిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. తాజాగా క్యాబినెట్ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ రాప్తాడు నియోజకవర్గంలోని పంచాయతీ కార్యదర్శులు ఎమ్మెల్యే పరిటాల సునీత క్యాంప్ కార్యాలయానికి వచ్చారు. అక్కడ ఎమ్మెల్యే సమక్షంలో ముఖ్య మంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయంపై పంచాయతీ కార్యదర్శులు ఎమ్మెల్యే సునీతకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. 20 ఏళ్లుగా తాము పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్నామని, తమకు ఇప్పటికైనా న్యాయం జరగబోతోందని వారు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గ్రామాభివృద్ధి కోసం పని చేస్తోందని అన్నారు. తాజాగా క్లస్టర్ వ్యవస్థను రద్దు చేసి 13 వేల 351 గ్రామ పంచాయతీలను స్వతంత్ర గ్రామ పంచాయతీలుగా మార్చే ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. గతంలో పంచాయతీలను 7 వేల 244 క్లస్టర్లుగా గుర్తించారని.. ఇకనుంచి ప్రతి పంచాయతీ స్వతంత్ర పంచాయతీగా కొనసాగనుందన్నారు. ఇప్పటికే పంచాయతీల పునర్విభజన కోసం నియమించిన కమిటీ 13వేల 351 పంచాయతీలను నాలుగు గ్రేడ్లుగా విభజించిందని.. రూర్బన్, గ్రేడ్1, గ్రేడ్2, గ్రేడ్3 పంచాయతీలుగా గుర్తిస్తారన్నారు. అధిక జనాభా, ఆదాయం కలిగిన 359 గ్రామ పంచాయతీలను రూర్బన్ పంచాయతీలుగా గుర్తించి, వాటికి అధికారులుగా గ్రేడ్1 పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులు కల్పించి నియమిస్తారన్నారు. ఇకనుంచి పంచాయతీ కార్యదర్శులను పంచాయతీ అభివృద్ధి అధికారులు(పీడీఓ)గా పిలవనున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అనేక సంస్కరణలు చేస్తోందన్నారు. పంచాయతీ కార్యదర్శులు ప్రతి ఒక్కరు మరింత బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ఉద్యోగుల పక్షాన ప్రభుత్వం ఎప్పుడు ఉంటుందన్నారు. అదే సమయంలో ఉద్యోగులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల ప్రభుత్వం కఠినంగా ఉంటుందని చెప్పారు. పంచాయతీ కార్యదర్శులు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటిని పరిష్కరించాలన్నారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. ముఖ్యంగా పారిశుధ్యం, వీధిలైట్లు వంటి వాటి మీద ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో గ్రామాల్లో మరింత అభివృద్ధి చూస్తారని ఎమ్మెల్యే సునీత అన్నారు.

ప్రత్యేక ప్రణాళికతో పట్టణ అభివృద్ధి

మున్సిపల్ సమీక్షలో ఎమ్మెల్యే బాలకృష్ణ

మున్సిపల్ చైర్మన్, అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బాలకృష్ణ.

హిందూపురం టౌన్ అక్టోబర్ 12 ప్రభాతవార్త

హిందూపురం పట్టణ అభివృద్ధి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అభివృద్ధి చేయాలని హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ తెలిపారు. ఆదివారం ఎమ్మెల్యే నివాసంలో మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్, కమిషనర్ మల్లికార్జున, ఇతర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలకృష్ణ మాట్లాడుతూ హిందూపురం పట్టణం వేగవంతంగా అభివృద్ధి చెందడానికి తన వంతు కృషి చేస్తానని అధికారులు సమిష్టిగా పనిచేసే ప్రభుత్వం నుండి వచ్చే నిధులు దుర్వినియోగం కాకుండా సక్రమంగా వినియోగించి అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీలో శాఖ పరంగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు అన్ని విభాగాలలో జరుగుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాల గురించి మున్సిపల్ చైర్మన్ ఎమ్మెల్యేకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేకంగా తెప్పించిన 92 కోట్ల రూపాయలకు నిధులతో నవంబర్ మొదటి వారంలో పనులు మొదలుపెట్టేలా అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. 18 కోట్ల 50 లక్షలతో హిందూపురం మున్సిపాలిటీ నూతన కార్యాలయం, గుడ్డం నూతన కోనేరు నిర్మాణం, డీపీఆర్లు వేగవంతం చేసి ప్రభుత్వానికి పంపి శాఖ పురమైన చర్యలు చేపట్టాలని అధికారులకు తెలిపారు. పట్టణ పరిశుభ్రత ప్రజారోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని తెలిపారు. అదేవిధంగా ఎల్ఆర్ఎస్ స్కీం ద్వారా లేఅవుట్ల క్రమబద్ధీకరణకు చర్యలు చేపట్టాలని సూర్య గారు యోజన పథకం ద్వారా ప్రజలకు చైతన్య పరచాలని తెలిపారు.

గ్రేడ్-1 పదోన్నతులకు అడ్డంకులు తొలగింపు...!

ఇటీవల బీఈడీ అర్హత ఉంటే పదోన్నతులు ఇవ్వాలని ఉత్తర్వులు జారీ

తాజాగా కోర్టు కేసు వెనక్కి తీసుకున్న వార్డెన్ బాబు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 12 ప్రభాతవార్త

సాంఘిక సంక్షేమ శాఖలో గ్రేడ్-1 వార్డెన్ల పదోన్నతులకు అడ్డంకులు తొలగిపోయాయి. తాజాగా వార్డెన్ బాబు కోర్టు కేసు వెనక్కి తీసుకున్నారు. అంతేకాకుండా ఇటీవల బీఈడీ అర్హత ఉంటే గ్రేడ్-1 పదోన్నతులు ఇవ్వచ్చు అని ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న అర్హత గల వార్డెన్ల నిరీక్షణకు త్వరలో తెర పడనుంది. అనంతపురం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖలో వార్డెన్లకు గ్రేడ్-1 పదోన్నతలు పది ఖాళీగా ఉన్నాయి. అందుకు అర్హులైన వార్డెన్లు కూడా ఉన్నారు. అయితే పదోన్నతులకు సంబంధించి వార్డెన్ బాబు కోర్టుకు వెళ్లడంతో ఆ ప్రక్రియకు అడ్డంకులు ఏర్పడ్డాయి. అయితే అర్హులైన వార్డెన్లు ఈ విషయాన్ని అనేకసార్లు జిల్లా కలెక్టర్, ఆ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అలా గత కొన్ని సంవత్సరాలుగా వారిలో వారు బాధపడుతూనే ఉన్నారు. అయితే పదోన్నతుల పొందే వార్డెన్లు అందరూ కోర్టులో కేసు వేసిన వార్డెన్ బాబు ను కలసి కేసు వెనుక తీసుకోవాలని రిక్వెస్ట్ గా కోరారు. ఆయన కూడా తన మనసుతో స్పందించి తన వలన పదిమంది బాధపడడం తనకు ఇష్టం లేదని మనసు మార్చుకొని కోర్టు కేసును వెనక్కి తీసుకోవడం జరిగింది. దీనికి తోడుగా ఇటీవల బీఈడీ అర్హత ఉంటే గ్రేడ్1 పదోన్నతులు ఇవ్వచ్చు అని ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో గ్రేడ్-1 పదోన్నతులకు అడ్డంకులు తొలగిపోయాయి. ఇక పదోన్నతులు అందుకొనున్న వార్డెన్లు కూడా ఆశతో ఎదురుచూస్తున్నారు.

కలెక్టర్‌కు ఫైల్ పంపిస్తాం : సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కుష్బూ కొఠారి

గ్రేడ్-1 పదోన్నతులకు సంబంధించి కోర్టుకేసు ఉండటంవలన ఆ ప్రక్రియ ఆగిపోయింది. కోర్టుకు వెళ్లిన వార్డెన్ కేసు వెనక్కి తీసుకున్నట్ల తెలిసింది. ఇందుకు సంబంధించిన ఫైలును పరిశీలించి కలెక్టర్‌కు పంపిస్తాము.

ధర్మవరం ఐసిడిఎస్ లో అంతులేని అవినీతి...!

పథకాల్లో అయినా ప్రమోషన్లకైనా పైసలు ఇవ్వాల్సిందే...!

డ్యూటీలు చేయని వారి జీతాల్లోనూ వాటాలు...

విచారణకు వస్తున్న ఉన్నతాధికారులకు మంత్రి కార్యదర్శితో పైరవీలు...!



ఖాళీ ప్రదేశాన్ని పరిశీలిస్తున్న సూపర్‌వైజర్

ధర్మవరం,అక్టోబర్ 12, ప్రభాతవార్త

ధర్మవరం ఐసిడిఎస్ లో ఆ ఉన్నతాధికారిణీ విధులకు చేరినప్పటి నుండి ఆమె అవినీతి అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. ప్రభుత్వ పథకాలు ఏవి అమలు చేయాలన్నా ప్రభుత్వ నిధులు మంజూరైన వెంటనే వాటాలు పంచాల్సిందేనని అంగన్వాడీ సిబ్బంది బహిరంగంగానే నిట్టూరుస్తున్నారు. ఫైళ్లలో సంతకాలు చేయాలన్నా... ప్రమోషన్లు కావాలన్నా పైసలు ఇవ్వాల్సిందేనని అంగన్వాడి సిబ్బంది తమ ఆవేదన వెలిబుచ్చుతున్నారు. ధర్మవరం క్లస్టర్ పరిధిలో ఉన్న అంగన్వాడి సిబ్బందిని రెండు గ్రూపులుగా విడదీసి ఓ వర్గాన్ని తనకు అనుకూలంగాచేసుకుని ఈ ఐసిడిఎస్ ఉన్నతా అధికారిణీ అవినీతి వసూళ్ల కార్యక్రమానికి తెరలే పినట్టు అంగన్వాడి సిబ్బంది పలు దపాలు ఉన్న తాధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని బాహాటంగానే చెబుతున్నారు. ధర్మవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో 2003 పైగా అంగ న్వాడి కేంద్రాలు ఉన్నాయి వీటిలో దాదాపు 110 దాకా అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. ఈ అద్దె కేంద్రాల్లో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాలకు ప్రతినెల వేలల్లో అద్దె డబ్బులు చెల్లిస్తున్నారు. ఒక్కో అంగన్వాడి కేంద్రంలో రెండు మూడు కేంద్రాలు సమూహంగా ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నారు. అద్దె భవనాల యజమానులకు తక్కువ అద్దెలు చెల్లిస్తూ మిగిలిన డబ్బులలో వాటాలు పంచుకుంటున్నట్టు బలమైన ఆధారాలు , ఆరోపణలు ఉన్నాయి. ఇదే ధర్మవరం ప్రాజెక్టు పరిధిలో కిచెన్ గార్డెన్ పేరుతో 10 కేంద్రాలకు గాను పదివేల చొప్పున నిధులు మంజూరు కాగా ఏ ఒక్క అంగన్వాడీ సెంటర్ లోనూ కిచెన్ గార్డెన్ నిర్వహణ లేకున్నా నిధులు డ్రా చేసినట్టు తెలుస్తోంది. ధర్మవరం మండలం చిన్నూరు బత్తలపల్లి గ్రామానికి సంబంధించి అంగన్వాడి ఆయా పోస్టును రోస్టర్ ప్రకారం ఎస్సీలు నాలుగు ఇల్లు, బీసీలు 40 ఇండ్లు, ఓసీలు 100 ఇండ్లుకు పైగా ఉండగా రోస్టర్ ప్రకారం ఎస్సీలకు కేటాయించడం జరిగిందని... తప్పుడు రోస్టర్ చూపించి చిన్నూరు బత్తలపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తో బేరమాడి లక్షకు పైగా వారితో డబ్బులు తీసుకుని బేరమాడిన వ్యక్తి భార్యకు ఉద్యోగం ఇచ్చినట్టు ఆధారాలు బయటపడ్డాయి. ఈ ఘటనకు సంబంధించి వీడియోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

ధర్మవరం పట్టణంలోని లక్ష్మీ చెన్నకేశవపురంలో ఉన్న ఓ అంగన్వాడీ కేంద్రంలో కార్యకర్త పోస్టును అర్హత లేని ఓ మహిళకు ఇప్పించి లక్షల్లో డబ్బులు వసూలు చేసినట్టు బహిరంగంగా అంగన్వాడీ కార్యకర్త కుటుంబీకులు ఆ ప్రాంత ప్రజలతో చర్చించుకు కుంటున్నట్టు తెలుస్తోంది.

మంత్రి కార్యదర్శి తో పైరవీలు...!

పత్రికల్లో ప్రచురితమైన కథనాలపై ఉన్నతాధికారులు విచారణకు ఆదేశిస్తే స్థానికంగా ఉన్న ఓ మంత్రి కార్యదర్శి తో పైరవీలు జరిపి ఏకంగా పీడీ కార్యాలయానికి తన కోసం తన వెంట రావాలని పట్టుబట్టి పిలుచుకు వెళ్లినట్టు తెలుస్తోంది. ధర్మవరం ఐసిడిఎస్ ప్రాజెక్టులో జరిగే అవినీతి కార్యకలాపాలపై పూర్తి సమాచారం తెలియని ఆ మంత్రి కార్యదర్శి సహాయం కోసం మహిళ అడుగుతోందన్న కరుణతో పిడి కార్యాలయానికి వెళ్లి రాగా... తనను ఎవరు ఏమీ చేసుకోలేరని తన తోటి ఉద్యోగులతో ఈ ఉన్నతాధికారిని ప్రగల్భాలు పలికినట్టు సమాచారం తెలుస్తోంది. గతంలో ఇదే ధర్మవరంలో పనిచేసి ప్రమోషన్ బదిలీపై వెళ్లిన ఓ అధికారిణీ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ కు ఈ ధర్మవరం ఐసిడిఎస్ ఉన్నతా అధికారిణీకి మధ్యవర్తిగా వ్యవహరించి ఇద్దరి మధ్య సఖ్యత ఏర్పరచినట్టు తోటి ఐసిడిఎస్ ఉద్యోగుల ద్వారా సమాచారం తెలుస్తోంది. నేడు విచారణకు హాజరవుతున్న ఆర్జేడి తదితర ఉన్నతా అధికారులు విచారణలో ఏమి నిగ్గు తేలుస్తారో వేచి చూడాల్సిందే...

మద్యపానం గురించి మాట్లాడే పేటెంట్ హక్కు జగన్‌కు లేదు

- దొంగ మద్యం ద్వారా పక్క రాష్ట్రాలతో డబ్బులు పొందిన చరిత్ర నీది
- జగన్ అనాలోచిత నిర్ణయాలతో అంధకారంలోకి నెట్టిన మెడిసిన్ విద్యార్థుల భవిష్యత్తు
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట ఫైర్

కదిరి, అక్టోబర్ 12 ప్రభాతవార్త

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

మద్యపానం గురించి మాట్లాడే పేటెంట్ హక్కు జగన్‌కు లేదు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం ఎమ్మెల్యే నివాసంలో మీడియా సామవేశంలో ఆయన మాట్లాడుతూ.. గత వైసిపి పాలనలో అక్రమంగా మద్యం వ్యాపారం చేసిన వైఎస్ జగన్ ఆయన సతీమణి భారతి దొంగ మద్యం ద్వారా పక్క రాష్ట్రాలకు బాక్సుల్లో డబ్బులు పంపిన చరిత్ర వారిదని విమర్శించారు. కరోనా సమయంలో ఉపాధ్యాయులను మద్యం షాపుల ముందు క్యూలో నిలబెట్టిన చరిత్ర జగన్‌దే అన్నారు. కల్తీ మద్యం గురించి తెలిసిన వెంటనే టిడిపి నేతలను పార్టీ నుంచి సస్పెండ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేసినా ఆదేశించిన నిబద్ధత కలిగిన నాయకుడు చంద్రబాబు అన్నారు. బట్టలు ఊడదీసి బూతులు మాట్లాడే వ్యక్తికి కియాలో ప్రతినిధులను బెదిరించిన వ్యక్తిని పార్టీ నుంచి సస్పెండ్ చేయకుండా వైసిపి అధికార ప్రతినిధిగా అవకాశం కల్పించిన చరిత్ర మాజీ ముఖ్యమంత్రిది అని ఆరోపించారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో జగన్ అనాలోచిత నిర్ణయాలతో మెడిసిన్ విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టేశారన్నారు. ఆయన అనాలోచిత నిర్ణయాల వల్లే రాష్ట్రంలోని మెడిసిన్ విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారన్నారు. వైద్య విద్యార్థుల భవిష్యత్తు ను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిపిపి విధానాన్ని అమలు చేసినట్లు ఎమ్మెల్యే వివరించారు. దీనిపై రాద్దాం తం చేస్తున్న జగన్ పిపిపి విధానంపై వైసిపి చర్చకు సిద్ధమా అంటూ ఆ పార్టీ నాయకులకు సవాల్ విసిరారు. వైద్య విద్యార్థులు సంవత్సరం పాటు నష్టపోకూడదన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం అన్నారు. నిరంతరం అబద్దాలు చెప్పి ప్రజలను మభ్య పెట్టడం జగన్ తీరు అన్నారు. ముఖ్యంగా గత వైసిపి ప్రభుత్వం నిర్వాకం వల్లే రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఆగమ్య గోచరంగా మారిందన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో కనీసం మౌలిక వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారన్నారు. పాలన పట్ల అనుభవం ఉన్న వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు అని ఆయన కొనియాడారు. అంతేకాకుండా ఇంజినీరింగ్ విద్యార్థుల భవిష్యత్తు కోసం మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు విద్యార్థుల ఫీజుల రద్దు చేసిన ఘనత టిడిపికే చెందుతుందన ఆనరు. ఇంజినీరింగ్ వవిద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అనేక ఇంజినీరింగ్ కళాశాలను తీసుకొచ్చారన్నారు. బాబు హయాంలో ఎంతో మంది ఉన్నత చదువులు చదివి అమెరికా లాంటి దేశాల్లో భారతీయులు ఎంతో మంది స్థిరపడిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. సమావేశంలో కౌన్సిలర్ ముస్తఫా, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

అందని ద్రాక్షలా ఆయుర్వేద వైద్యం..!

- రెండున్నరేళ్ళుగా మూతబడిన ప్రభుత్వ ఉరవకొండ ఆయుర్వేద వైద్యశాల
- 2023 వైద్యాధికారి రోడ్డు ప్రమాదంలో మృతి చెందినప్పటి నుండి ఇదే పరిస్థితి
- రెగ్యులర్ అటుంచితే ఇంచార్జ్ వైద్యాధికారిని సైతం నియమించని ఆయుష్ శాఖ

ఉరవకొండ, అక్టోబర్ 12 ప్రభాతవార్త

వైద్యాధికారిలేక మూతబడిన ప్రభుత్వ ఆయుర్వేదిక్ ఆసుపత్రి

ఉరవకొండ ప్రాంత ప్రజలు ఆయుర్వేద వైద్యం అందని ద్రాక్షగా మారింది. స్థానిక 50 పడకల ప్రభుత్వాసుపత్రి ఆవరణంలోగల ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల దాదాపు రెండున్నరేళ్ళుగా మూతబడింది. ఇక్కడ సీనియర్ వైద్యాధికారిగా పనిచేసిన డాక్టర్ ఎస్.యండి.షఫీ 2023 సెప్టెంబర్ 16న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ పదిరోజుల తరువాత మృతి చెందారు. ఆయన ప్రమాదానికి గురైన రోజు నుండి మూతబడిన ఆయుర్వేద వైద్యశాల నేటి వరకు కూడా తెరుచుకోలేదు. ఆయుష్‌శాఖ ఇప్పటి వరకు ఆయన స్థానంలో మరొక రెగ్యులర్ వైద్యాధికారిని నియమించకపోవడం, కనీసం ఇతరులకు ఇంచార్జ్ బాధ్యతలను అప్పగించకపోవడం విమర్శలకు తావిస్తోంది. డాక్టర్ ఎస్.యండి.షఫీ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి విశిష్ట సేవలందించి ప్రజలకు ఆయుర్వేద వైద్యంపై నమ్మకాన్ని పెంచారు. దీంతో ఆసుపత్రికి అప్రతిహతంగా ఓపీ పెరుగుతూ వచ్చింది. అయితే రోడ్డు ప్రమాదం మంచి వైద్యున్ని ప్రజలకు దూరం చేయగా నేడు ఆయుష్‌శాఖ నిర్లక్ష్యం కారణంగా ఉరవకొండ ప్రాంత ప్రజలకు ఆయుర్వేద వైద్యం అందక జిల్లాలోని వివిధ ప్రాంతాల్లోగల ప్రైవేటు ఆయుర్వేద ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తోంది. ఆయుర్వేద ఆసుపత్రికి సీనియర్ వైద్యాధికారితోపాటు ఏఎన్ఎం, నర్సింగ్ ఆర్డర్లి, పీటీఎస్ స్వీపర్ (స్కావెంజర్) పోస్టులు భర్తీకు నోచుకోకపోగా 2022 మార్చిలో ఎంఎన్ఓను సంతెబిదనూరుకు, 2023 జూన్ నెలాఖరులో కాంపౌండర్‌ను గుమ్మగుట్టకు బదిలీ చేయడంతో నాటి నుండి రోడ్డు ప్రమాదంలో చనిపోయేంతవరకు వైద్యాధికారి డాక్టర్ ఎస్.యండి.షఫీ అన్నీ తానై వ్యవహరిస్తూ వచ్చారు. అయితే ఆయన రోడ్డు ప్రమాదంలో మరణించగా ఆయుష్‌శాఖ ఆయన స్థానంలో మరొక వైద్యాధికారిని నియమించకపోగా, కనీసం వారానికి రెండు మూడు రోజులు ఇక్కడ వైద్య సేవలు అందించేలా ఇతర ఆసుపత్రుల నుండి ఇంచార్జ్ వైద్యున్ని డెప్యూటేషన్‌పైన కూడా నియమించకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఉరవకొండ ఆయుర్వేద ఆసుపత్రిని ఆయుష్‌శాఖ మూసివేయాలని అనుకుంటుందేమోనని ఈ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. ఆయుష్‌శాఖ వైద్యాధికారితోపాటు సిబ్బందిని నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

మాటల్లోనే బేటి బచావో..బేటి పడావో

- దేశంలో ఆగని మహిళలపై హింస - అనంతలో జరుగుతున్న ఐద్వా మహాసభల్లో చర్చిస్తాం - ఐద్వా అఖిల భారత కోశాధికారి పుణ్యవతి

అనంతపురం కలెక్టరేట్ అక్టోబర్ 12 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న ఐద్వా అఖిలభారత కోశాధికారి పుణ్యవతి

ప్రధానమంత్రి నరేంద్ర మోది బేటి బచావో..బేటి పడావో అని మాటల్లో చెబుతారు.ఆచరణలో ఏమీ ఉండటం లేదు అని ఐద్వా అఖిల భారత కోశాధికారి ఎస్.పుణ్యవతి విమర్శించారు. పశ్చిమ బెంగాళ్ లోని దుర్గాపూర్‌లోని వైద్య కళాశాలలో వైద్య విద్యార్థినిపై జరిగిన అత్యాచారాన్ని ఈ సందర్భంగా ఆమె ఖండించారు.దేశంలో వరుసగా ఇటువంటి ఘటనలు జరుగుతున్నా వాటిని నివారించడంలో ప్రభుత్వాలు విఫలం చెందాయని పేర్కొన్నారు. అనంతపురం నగరంలో ఈనెల 13వ తేది నుంచి 15వ తేది వరకు జరుగుతున్న ఐద్వా రాష్ట్ర 16వ మహాసభలో పాల్గొనేందుకు ఆమె అనంతపురం విచ్చేశారు. ఈ సందర్భంగా గణేనాయక్ భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. దేశంలో స్వాతంత్ర్యం రాకముందు నుంచే ఐద్వా మహిళా హక్కుల గురించి పోరాడుతోందని గుర్తు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మహిళా సమస్యలు పట్టడం లేదని విమర్శించారు. అత్యాచారాలు, ఆగడాలు తగ్గడం లేదని విచారం వ్యక్తంగా చేశారు. తాజాగా పశ్చిమ బెంగాల్‌లోని దుర్గాపుర్ వైద్య కళాశాలలో విద్యార్థినిపై జరిగిన అత్యాచార ఘటనను ఆమె గుర్తు చేశారు. ఈ దాడిని ఈ సందర్భంగా ఖండించారు. దేశంలో ఇంకో వైపు మైక్రో ఫైనాన్స్ ఆగడాలు మితిమీరిపోయాయయని పేర్కొన్నారు. ఈ అంశంపై దేశ వ్యాప్తంగా ఐద్వా సర్వే నిర్వహించి ఆర్థిక నిపుణులతో ఢిల్లిలో బహిరంగ చర్చ నిర్వహించినట్టు వివరించారు. మహిళలకు కనీస వేతనాలు అందటం లేదని తెలిపారు. జిఎస్టీ తగ్గించడం వలన టెక్స్‌టైల్ పరిశ్రమకు పెద్ద మేలు చేసామని ప్రభుత్వం ప్రచారం చేసుకుంటోందన్నారు. ఆ రంగంలో పనిచేస్తున్న మహిళలకు కనీస వేతనాలందటం లేదని చెప్పారు. ఈ విషయాలన్నింటిపైనా నేటి నుంచి అనంతపురంలో జరిగే ఐద్వా రాష్ట్ర మహాసభల్లోనూ మహిళా సమస్యలపై చర్చించి పోరాట కార్యచరణను రూపొందించనున్నట్టు తెలిపారు. ముఖ్యంగా అధికారంలోనున్న తెలుగుదేశం ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీల అమలు గురించి చర్చిస్తామన్నారు. ప్రతి మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామన్నది ఇవ్వలేదని, వడ్డీ లేకుండా రూ.10 లక్షల వరకు రుణం అమలు కావడం లేదని చెప్పారు. నేడు అనంతపురం నగరంలో ర్యాలీ, బహిరంగ సభ ఉంటుందని ఐద్వా కోశాధికారి సావిత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నగరంలోని ఎంకెఎం ఫంక్షన్ హాలులో మహాసభ మూడు రోజులపాటు జరుగనున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు ప్రభావతి, జిల్లా కార్యదర్శి చంద్రిక, నాయకులు నాగమణి పాల్గొన్నారు.

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

- నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక - జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం అక్టోబర్ 12 సెప్టెంబర్ ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఓ, ఆనంద్

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు...నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ..నేడు అనగా సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్స్ అప్ లో

02ATP27_02ATP27.qxd 12-10-2025 PM 10:26 Page 1

వాల్మీకి జయంతి ఉత్సవాలపై పునః సమీక్ష సమావేశం

సమావేశం నిర్వహిస్తున్న వాల్మీకి కమిటీ సభ్యులు

డి.హిరెహాళ్ అక్టోబరు 12 ప్రభాతవార్త

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప ఆధ్వర్యంలో మహర్షి శ్రీ వాల్మీకి జయంతి ఉత్సవాల పునః సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆదివారం రాయదుర్గం పట్టణంలోని కోటలో మారెమ్మ దేవాలయంవద్ద ఉన్న వాల్మీకి కళ్యాణ మండపం ఆవరణలో ఆయన ఆ సేవా సమితి గౌరవాధ్యక్షులు విశ్రాంతి ఉద్యోగి ఈ రామాంజనేయులు, ఉపాధ్యక్షులు మలకన్న, కార్యదర్శి ఎన్. టి. సిద్దప్ప, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, ఆ సేవా సమితి సభ్యులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈనెల 7న జరిగిన వాల్మీకి జయంతి వేడుకలు పై సమీక్ష నిర్వహించి వేడుకల నిర్వహణపై సభ్యుల అభిప్రాయాలను తెలుసుకొని జరిగిన జయంతి వేడుకలపై పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజల అభిప్రాయాలు ఎలా ఉన్నాయని చర్చించారు. వేడుకలు ఘనంగా జరిగాయని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జరిపారని అన్ని సామాజిక వర్గాల ప్రజలు చర్చించుకుంటున్నారని సభ్యులు తెలిపారు. పునః సమీక్ష సమావేశంలో తెలిపారు. ఈ నేపథ్యంలో వాల్మీకి కళ్యాణ మండపం నిర్వహణపై అధ్యక్షులు, సభ్యులు కళ్యాణ మండపంను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చర్చించారు. మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేసిన నియోజకవర్గంలోని రాయదుర్గం, రాయదుర్గం రూరల్, డి.హిరెహాళ్, గుమ్మగట్ట, బొమ్మనహాల్, కనేకల్లు మండలాలకు చెందిన వాల్మీకి బాంధవులకు ఆ సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు అభినందనలు తెలుపుతూ కృతజ్ఞతలు చెప్పారు. ఈ కమిటీ సమావేశంలో మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, సభ్యులు పై తోట రఘు, విశ్రాంతి ఆర్మీ ఉద్యోగి వాల్మీకి జోగప్ప, అజయ్ టైలర్ రఘు, పై తోట ముత్తయ్య, ట్రాక్టర్ తిప్పేస్వామి, ముద్దల రామాంజనేయులు, ఎన్. శ్రీనివాసులు, పాండు, ఎన్. రాముడు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదిస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు

డి.హిరెహాళ్ అక్టోబరు 12 ప్రభాతవార్త

నూతన దంపతులతో వాల్మీకి సంఘం అధ్యక్షులు

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను దీవించారు. ఆదివారం అయన రాయదుర్గం ఆ సంక్షేమ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, మిత్రుడు లక్ష్మీనారాయణ హమాలి యూనియన్ సభ్యుడు గొల్ల బండి నాగరాజు తో కలసి రాయదుర్గం పట్టణం లోని శ్రీ మార్కండేయస్వామి కళ్యాణ మండపంలో నిర్వహించిన శ్రీరాముల వారి పెండ్లి పిలుపుమేరకు నూతన వధూవరులు శ్రీరాములు సునీల్, రూపశ్రీ దంపతులను ఆశీర్వదించారు. భీమిరెడ్డి వారి పెండ్లి పిలుపుమేరకు రాయదుర్గం మండలం 74 ఉడేగోళం మద్దానేశ్వర స్వామి కళ్యాణ మండపంలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులు మల్లికార్జునరెడ్డి, సుప్రియ రెడ్డిలకు తమఆశీస్సులు అందించి వివాహ శుభాకాంక్షలుతెలిపారు. ఈ సందర్భంగా ఆయన నూతన దంపతులతో మాట్లాడుతూ మీ వివాహ జీవితం సుఖ సంతోషాలతోసాగాలని వధూవరులకు సూచించారు.

వధూవరులను ఆశీర్వదిస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి

కేటీఎస్ డిగ్రీ కళాశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం

ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న పూర్వపు విద్యార్థిని విద్యార్థులు

రాయదుర్గం రూరల్ అక్టోబర్ 12 ప్రభాత వార్త:

రాయదుర్గం స్థానిక కే.టీ.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం 20032006 సం, విద్యార్థినీ విద్యార్థుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అప్పుడు పని చేసిన గురువులు హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ యస్ శ్రీనివాసులు అధ్యక్షత వహించి, పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు ఉద్దేశించి ప్రసంగిస్తూ, పూర్వ విద్యార్థులు కళాశాల జీవితాన్ని నెమరు వేసుకోవడానికి వారి జీవితంలో మరొకసారి ఇక్కడ వేదికను ఏర్పాటుచేసుకోవడం అనేది ఆనంద దాయకం అన్నారు. విద్యార్థుల జీవితాల్లో డిగ్రీ కళాశాల విద్యాభ్యాసం మరువలేని దన్నారు. అప్పటి కళాశాల ప్రిన్సిపాల్ బాబు మరియు పూర్వ అధ్యాపకులు కోటేశ్వరరావు, భీమ లింగయ్య, రామంజినేయులు, ఎర్రి స్వామి, కోదండరాములు, మాధురిలు తమ బోధనా అనుభవాలను గుర్తు చేసుకుంటూ, అప్పటి శిష్యులు ఇప్పుడు వారి జీవితాల్లో వివిధ ఉద్యోగాల్లోనూ, వృత్తుల్లోనూ చక్కగా స్థిరపడిన విషయాన్ని తెలుసుకొని తన్మయత్వానికి లోనయ్యారు. అత్యంత ఆనందమయమైన, గౌరవప్రదమైన వృత్తి ఏదైనా ఒకటి వుంది అంటే అది అధ్యాపక వృత్తే అని అన్నారు. విద్యార్థి విద్యార్థులు తమ కళాశాల జీవితాన్ని గుర్తు చేసుకొని అనుభూతులను పంచుకున్నారు. పూర్వవిద్యార్థిని విద్యార్థులు ఆత్మీయ అపూర్వ కలయిక గుర్తుగా అందరూ హర్షధ్వనులమధ్య కళాశాల ప్రధాన ద్వారం ముందు భాగాన సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహాన్ని ఏర్పాటుచేయడం తో పాటు కళాశాల గ్రంథాలయానికి వివిధ పోటీలకు అవసరమైన పుస్తకాల సమకూర్పునకు హామీ ఇచ్చారు. అంతేకాకుండా కళాశాలకు ఏవైనా అవసరమైన సదుపాయలు ఏర్పాటు చేయుటలో ఆర్థికంగా తాము ముందుకు వస్తామని తెలియజేశారు. కళాశాల అధ్యాపక బృందం పూర్వ విద్యార్థుల ఆలోచన గుణానికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కిరణ్ జక్కల, గురుమూర్తి, గోవర్ధన, వినోద్ కుమార్, ప్రశాంత్, డా మల్లికార్జున పాండురంగ, పూర్వ విద్యార్థులు ఇక్బాల్, రఘు, రాజేష్, అనిల్, పరమేష్, హజరతయ్యా, లింగన్న, నాగలక్ష్మి స్రవంతి, భారతి, చంద్రకళ, భాగ్యలక్ష్మి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గాయపడ్డ కార్యకర్తలను పరామర్శించిన కాలవ

గాయపడ్డ కార్యకర్తలను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం రూరల్ అక్టోబర్ 12 ప్రభాతవార్త:

రాయదుర్గం మండల పరిధిలోని కేంచానపల్లి గ్రామంలో నిన్న జరిగిన ఆవుల దేవర కార్యక్రమంలో జరిగిన ఘర్షణలో గాయపడ్డ బోయ సామాజిక వర్గానికి చెందిన టిడిపి నాయకులు మురళి, మరో ఏడు మంది టీడీపీ కార్యకర్తలు గాయపడి రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని ఆదివారం స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు ఆసుపత్రికి చేరుకొని పరామర్శించారు. ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గాయపడ్డ కార్యకర్తలకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. అందరూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్ట్

విద్యార్థులు సద్వినియోగం చేసుకోండి

జెవివి గౌరవ అధ్యక్షులు కే వీరేష్

చెకుముకి పోస్టర్లను విడుదల చేస్తున్న జెవివి నాయకులు

రాయదుర్గం రూరల్ అక్టోబర్ 12 ప్రభాత వార్త:

అక్టోబర్ 18న జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెకుముకి టాలెంట్ టెస్ట్ సంబరాలు పాఠశాల స్థాయిలో ప్రారంభమవుతున్నట్లు జెవివి గౌరవ అధ్యక్షులు కే వీరేష్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోస్టర్లు విడుదల చేశారు .కార్యక్రమానికి సంబంధించి కె వీరేష్ గౌరవాధ్యక్షులు, మాట్లాడుతూ గత 35 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల విద్యార్థుల చేత ప్రతి సంవత్సరం జనవిజ్ఞాన వేదిక ఈ సంబరాలను నిర్వహిస్తున్నట్లు అందులో భాగంగా విద్యార్థినీ విద్యార్థుల ప్రతిభకు నిదర్శనంగా ఈ సంవత్సరం కూడా 18న ప్రారంభమవుతున్నట్లు తెలిపారు. రాయదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నిర్వహించే ఈ పరీక్షలకు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పరీక్షలో 8,9,10 వ తరగతి విద్యార్థులకు మాత్రమే పాల్గొనేందుకు అవకాశం ఉంటుందని, పాఠశాల స్థాయిలో ఎన్నికైన వారు మండల స్థాయిలో జరిగే పరీక్షలకు, మండల స్థాయిలో ఎంపికైన వారు జిల్లా స్థాయిలో జరిగే పరీక్షలకు, జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో పాల్గొంటారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. కావున మన నియోజకవర్గం లోహైస్కూల్లో చదువుతున్నటువంటి విద్యార్థులు అందరూ పాల్గొని తమ నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక నాయకులు, కేంచే లక్ష్మీనారాయణ ,కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యాయులు, విశ్రాంత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆర్ఎస్ఎస్ శతజయంతి కవాతు

కవాతు ర్యాలీ చేపడుతున్న ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు

కుందుర్పి, అక్టోబర్ 12, ప్రభాతవార్త

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కుందుర్పి మండలం కేంద్రంలో ఆదివారం ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు విజయదశమి ఉత్సవ కవాతు నిర్వహించారు. ముఖ్యఅతిథిలుగా సర్పంచ్ రామ్మూర్తి, వక్త నరేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 100 సంవత్సరాల ప్రయాణంలో ఎన్నో వేల సేవ కార్యక్రమాలు నిర్వహించామని పేర్కొన్నారు. దాదాపు 40 దేశాలలో సంఘ కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆయన తెలియజేశారు. కులాల బేధం విడనాడి హిందువులంతా బంధువులుగా మెలగాలని ఆకాంక్షించారు. హిందు ధర్మరక్షణ ప్రతి గ్రామానికి విస్తరింపజేయడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమానికి ఆదినారాయణ, గంగాధర్, శివశంకర్, వెంకటేష్, కిష్టప్ప, శ్రీ వేద బాలు, ట్రెండ్స్ శివ, మీసేవ గురు, వీరేశ్, మంజుయాదవ్, వన్నూరుస్వామి రైతుమిత్ర రమేష్, రాజశేఖర్, బోయ రవి, కిరణ్‌కుమార్, పురుషోత్తం, మంజు, మల్లికార్జున, దిలీప్ కుమార్, డాబా రమేష్, ఉమామహేశ్వర్, మల్లి, శ్రీనివాసులు, ఓబులేష్, ఆదర్శ్, మంజు, శేఖర్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

వైకాపా ఆధ్వర్యంలో పోస్టర్లు విడుదల

పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

గుత్తి, అక్టోబర్ 12 ప్రభాతవార్త

పిపిపి విధానంలో వైద్య కళాశాల నిర్మాణాలకు వ్యతిరేకంగా చేపట్టబోయే ప్రజా ఉద్యమానికి ప్రజలు తరలిరావాలని వైకాపా నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహంలో నాయకులు పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కోటి సంతకాల ప్రజా ఉద్యమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, మాజీ కన్వీనర్లు హుస్సేన్‌పీరా, గోవర్ధన్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి , మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు మహమ్మద్‌షఫీ, రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి సివి రంగారెడ్డి, నాయకులు, కౌన్సిలర్ రమణ, సుభాష్‌రెడ్డి, రంగస్వామి, గురుప్రసాద్‌యాదవ్, నూర్‌నాయక్, మున్నా, కటిక అన్వర్, డిష్ అన్వర్, ఫయాజ్, రావుఫ్, ఎస్సీ సెల్ కన్వీనర్ మల్లికార్జున, గోపీనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షిలో ఘనంగా వాల్మీకి జయంతి ఉత్సవాలు

-వాల్మీకులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

వెండి రథంపై వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

లేపాక్షి, అక్టోబర్ 12 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షిలో వాల్మీకి జయంతి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. వాల్మీకి సోదరసోదరీమణులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొన్నారు. లేపాక్షి టిడిపి పంచాయతీ అధ్యక్షుడు గోవిందు ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆదివారం ఉదయం వాల్మీకి విగ్రహానికి పంచామృతాభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం

జ్యోతులు మోస్తున్న దృశ్యం

వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి వాల్మీకి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వాల్మీకి సంఘం నాయకులు మాట్లాడుతూ వాల్మీకులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పుట్టిన ప్రతిబిడ్డను ఉన్నత స్థాయి వరకు చదివించాలన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడే స్థాయికి ఏదగాలన్నారు. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వాల్మీకులు అభివృద్ధి చెందాలన్నారు. ఈ సందర్భంగా వాల్మీకి మహిళలు ఉపవాస దీక్షతో జ్యోతుల ఉత్సవం నిర్వహించారు. అందంగా తయారుచేసిన జ్యోతులను ప్రధాన వీధుల గుండా నంది విగ్రహం వరకు ఊరేగింపు నిర్వహించారు. అక్కడి నుండి పాత లేపాక్షిలోని వాల్మీకి ఆలయానికి తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుండి కూరాకులపేటలోని వాల్మీకి విగ్రహం వరకు ఊరేగింపుగా తీసుకువచ్చి వాల్మీకి మహర్షికి జ్యోతులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం వెండి రథంపై వాల్మీకి విగ్రహాన్ని ఆలయం నుండి ప్రధాన వీధుల గుండా భక్తజన సందోహం నడుమ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున వాల్మీకి సోదరులు, కూటమి నేతలు, వైఎస్‌సిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ఎస్ టార్గెట్... హిందూస్థాపన మూలాల బలోపేతమే

- రాష్ట్రీయ స్వయం సేవక్...24 శాఖలతో పునాది

- గోరంట్ల మాధవరాయ ఆలయ ప్రాంగణంలో...ఆర్ఎస్ఎస్ శత జయంతి వేడుకలు

-ముఖ్యఅతిథిగా హాజరైన...వక్త కిషోర్ జీ, బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్

శతజయంతి ఉత్సవాల్లో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు

పాల్గొన్న ఆర్ఎస్ఎస్ వక్త, బిజెపి జిల్లా అధ్యక్షులు

గోరంట్ల, అక్టోబర్ 12 ప్రభాతవార్త

దేశవ్యాప్తంగా హిందుత్వ సమాజాన్ని బలోపేతం చేయడం కోసమే రాష్ట్రీయ స్వయం సేవక్ ఉద్భవించిందని ఆర్ఎస్ఎస్ వక్త కిషోర్ జీ అభిప్రాయపడ్డారు. ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం గోరంట్ల పట్టణంలోని మాధవరాయుని ఆలయ ప్రాంగణంలో పెద్దఎత్తున ప్రత్యేక కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఆర్ఎస్ఎస్‌వక్త కిషోర్‌జీ, బిజెపి జిల్లాఅధ్యక్షులు జిఎంశేఖర్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆర్ఎస్ఎస్ జెండా ఆవిష్కరణ అనంతరం వక్తలు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా హిందుత్వం బలోపేతం కోసం ఆర్ఎస్ఎస్ స్థాపించబడిందని, అనంతరం 24 శాఖలతో విస్తరించబడిందని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే భారతీయ జనతా పార్టీ సైతం స్థాపించబడిందని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ బొట్టు శ్రీనివాసులు, ఆర్ఎస్ఎస్ నాయకులు దేవిస్వామి, హరినాథ్‌రెడ్డి, విశ్వహిందూ పరిషత్ నాయకులు విద్యా మందిర్ నరసింహులు, జవులి లక్ష్మీనారాయణ, బైసాని శ్రీనివాస్‌గుప్తా, అన్నపూర్ణ ఆదినారాయణ, బిజెపి నాయకులు పూల గంగాధర్, శంకర్‌రెడ్డి, నాగరాజ్‌యాదవ్, మధుసూదన్‌రెడ్డి, లక్ష్మీదేవమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సమాచార బోర్డులో మారని అధికారుల పేర్లు..

రొళ్ల అక్టోబర్12 ప్రభాత వార్త:

ఎంపీడీవో కార్యాలయంలో ప్రస్తుత సమాచారం బోర్డు

ప్రతి ప్రభుత్వ కార్యాలయం ప్రజలు పౌర సేవలు కోసం కేంద్ర ప్రభుత్వం సమాచారం హక్కు చట్టాన్ని 2005లో ఏర్పాటు చేసింది. ఈ చట్టం కింద ఎవ్వరిని సంప్రదించాలనే బోర్డు కార్యాలయం బయట తప్పనిసరి ఏర్పాటు చేయాలనే నిబంధన ఉన్న రొళ్ల మండలం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజలకు సమాచార హక్కు కోసం ఏర్పాటు చేసిన బోర్డులో ఎంపీడీవో సరస్వతి బదిలీపై వెళ్లి 10 సంవత్సరాలు గడిచిన నేటికీ బోర్డుపై ప్రస్తుత ఎంపీడీవో పేరు మార్చలేదు. అప్పటి ఎంపీడీవో సరస్వతి ఉన్నప్పుడు ఏర్పాటు చేసిన సమాచార హక్కు బోర్డు నేటికీ దర్శనం ఇస్తుంది. సమాచార హక్కు బోర్డులో మారిన అధికారి పేరు వారికి కేటాయించి ఫోన్ నెంబర్ ఎప్పటి కప్పుడు పౌర సేవలకు కోసం మార్చాల్సి ఉన్నా కొత్తగా వచ్చిన అధికారుల నిర్లక్ష్యం కారణంగా గత ఎంపీడీవో పేరు బోర్డుపై దర్శనం ఇస్తుంది. అలాగే మండలంలో కొన్ని ప్రభుత్వ కార్యాలయాలు కూడా సమాచారం బోర్డు ఏర్పాటు చెయ్యలేదు. పలు గ్రామ సచివాలయ బోర్డులో కూడా మారిన అధికారుల పేర్లు మార్చలేదు. ఇప్పటి కైనా ఉన్నతాధికారులు బోర్డుపై పేరు మార్చాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన లక్ష్మీనారాయణయాదవ్

చిలమత్తూరు, అక్టోబర్ 12 ప్రభాతవార్త

ఎమ్మెల్యే బాలకృష్ణకు పుష్పగుచ్ఛం అందచేస్తున్న దృశ్యం.ఎమ్మెల్యేకు వెంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని అందచేస్తున్న లక్ష్మీనారాయణయాదవ్

పలు అభివృద్ధి కార్యక్రమాల సమీక్షకు నియోజకవర్గ పర్యటనకు విచ్చేసిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను ఆదివారం లక్ష్మీనారాయణయాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హిందూపురంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో లక్ష్మీనారాయణయాదవ్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను ప్రత్యేకంగా కలిసి పుష్పగుచ్ఛంతో పాటు వెంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని అందచేశారు.

డాక్టర్ కావాలనే పేద విద్యార్థుల ఆశలను చిదిమేస్తున్నారు

కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య

కళ్యాణదుర్గం అక్టోబర్ 12 ప్రభాతవార్త

వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయడానికి నిరసిస్తూ కేంద్ర పార్టీ పిలుపుమేరకు, వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం ఆదివారం కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని దొడగట్ట గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య మాట్లాడుతూ డాక్టర్ కావాలనే పేద, సామాన్య వర్గాలకుచెందిన విద్యార్థులఆశలను కూటమిప్రభుత్వం చిదిమేస్తుందని దుయ్యబట్టారు. సాధ్యంకాని హామీలతో గద్దెనెక్కిన చంద్రబాబు ప్రభుత్వం ఇప్పుడు ప్రజలకు హామీలు నెరవేర్చక పోగా గత ప్రభుత్వం అందజేసిన సదుపాయాలను కోత విధిస్తుందన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ ఉద్యమంతో కూటమి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ దొడగట్ట నారాయణ, దొడగట్ట కిష్టప్ప మునిసిపల్ చైర్మన్ తలారి రాజ్ కుమార్, కౌన్సిలర్ తిరుమల వెంకటేశులు కళ్యాణదుర్గం టౌన్, రూరల్ కన్వీనర్లు ఐ సుధీర్, గోళ్ళ సూరి, శెట్టూరు బ్రహ్మసముద్రం కన్వీనర్లు హనుమంతరాయుడు, పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గోపారం శ్రీనివాసులు, లీగల్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పి హనుమంతరెడ్డి, జిల్లా కార్యదర్శి యర్రంపల్లి కృష్ణమూర్తి, మునిసిపల్ విభాగం అధ్యక్షులు దొడగట్ట మురళి, యూత్ వింగ్ అధ్యక్షులు చరణ్, వికలాంగుల విభాగం అధ్యక్షులు కురుబ పాతలింగ స్థానిక వైసీపీ నాయకులు అనిల్, పోలార్పు వేణు, నరేష్, వేముల గిరి బాబు, కొంగరి నాగరాజు, తంజిల్ భాషా, గోపాల్, వేమల శీన తదితరులు పాల్గొన్నారు

గుండెపోటుతో విద్యుత్ శాఖ అధికారి వెంకటసుబ్బయ్య మృతి

- కుటుంబానికి అండగా ఉంటాం అన్న ఎమ్మెల్యే సురేంద్రబాబు- ఫోన్లో పరామర్శ

కళ్యాణదుర్గం, అక్టోబర్ 12 ప్రభాతవార్త :

కళ్యాణదుర్గం ఎడిఈ కీర్తిశేషులు వెంకటసుబ్బయ్య

కళ్యాణదుర్గం విద్యుత్ శాఖ సబ్ డివిజన్లో కళ్యాణదుర్గం రూరల్ ఏడిఈ గా విధులు నిర్వహిస్తున్న వెంకటసుబ్బయ్య గుండెపోటుతో మృతి చెందారు. శనివారం స్వగ్రామమైన కడపలో ఛాతిలో నొప్పికి గురికాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఇటీవలే ఫిబ్రవరిలో పదోన్నతి పొంది కళ్యాణదుర్గం సబ్ డివిజన్లో విధులు నిర్వహిస్తూ అందరి మన్ననాలను అందుకున్నారు. ఆయన మృతి చెందడం పట్ల స్థానిక డిఇ రాజశేఖర్, ఎస్ ఈ శేషాద్రి శేఖర్, ఏడిఈ గురురాజ్, ఏఈలు జయకృష్ణ, గంగాధర్, సలీం తదితరులు తీవ్ర సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక మంచి అధికారిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడీఈ వెంకటసుబ్బయ్య కుటుంబానికి అండగా ఉంటాంఎమ్మెల్యే అమిలినేని గుండెపోటుతో మరణించిన వెంకటసుబ్బయ్య కుటుంబానికి అండగా ఉంటామని, కుమారుడికి ఉద్యోగం, కుటుంబానికి రావాల్సిన బెనిఫిట్స్ అందించేందుకు తనవంతుగా కృషి చేస్తామని ఎమ్మెల్యే సురేంద్రబాబు కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వెంకటసుబ్బయ్య కుమారుడు బాలాజీ తో ఆయన ఫోన్లో మాట్లాడుతూ అభీరపడవద్దని అండగా ఉంటామని హామీ ఇచ్చారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, తిరుపతి సీఎమ్ డీ సంతోష్ రావుతో గ్రూప్ కాల్ లో మాట్లాడించి తండ్రి ఉద్యోగం వచ్చేలా చూస్తామని, అలాగే కుటుంబానికి ఆయన తరుపున అందాల్సిన బెనిఫిట్స్ అన్ని త్వరగా అందిస్తామని భరోసా ఇచ్చారు.. తాము ఎప్పుడు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి : ఎస్ఐ లోకేష్

ఘనంగా ముగిసిన కేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్

కంబదూరు, అక్టోబర్ 12, ప్రభాతవార్త

విజేతగా నిలిచిన అంబేద్కర్ సీనియర్ జట్టుకు ట్రోఫిని అందజేస్తున్న ఎస్సై లోకేష్

మండల కేంద్రంలో వారం రోజుల పాటు నిర్వహించిన కేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ఘనంగా ముగిసింది. ఫైనల్ మ్యాచ్లో అంబేద్కర్ సీనియర్స్ జట్టు ,కె బిఆర్ ఐకాన్స్ తలపడగా తొలత బ్యాటింగ్ చేసిన అంబేద్కర్ సీనియర్స్ జట్టు నిర్ణీత 12 ఓవర్లలో 103 పరుగులు చేసింది విజయ లక్ష్యం తో బరిలో దిగిన కేబీఆర్ ఐకాన్స్ జట్టు 12 ఓవర్లలో 100 పరుగులు మాత్రమే చేసింది . ఓవర్లు ముగియడంతో 3 పరుగుల తేడాతో అంబేద్కర్ సీనియర్స్ జట్టు విజయం సాధించింది. రన్నర్ గా కంబదూరు ఐకాన్ జట్టు నిలిచింది.

03ATP12_03ATP12.qxd 12-10-2025 PM 10:35 Page 1

వైసీపీ నాయకులారా నీచ రాజకీయాల మానుకోండి

- మండల టీడీపీ కన్వీనర్ మురళి

కూడేరు, అక్టోబర్ 12 ప్రభాతవార్త

స్థానిక మండల కేంద్రంలోని శ్రీ సంగమేశ్వరస్వామి దేవాలయ ఆవరణ లోని కళ్యాణ మండపంలో టీడీపీ మండల కన్వీనర్ మురళి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లా డుతూ..వైయస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి చాలా నీచ రాజకీ యాలు చేస్తున్నాడని అనవసరంగా టీడీపీపై పయ్యావుల సోదరులపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు.నాలుగు రోజులు క్రిందట ముద్దలా పురం గ్రామానికి చెందిన కొంతమంది వైసీపీ పార్టీ వీడి టీడీపీలో చేరడం జరిగితే అది ఓర్చుకోలేక సీఐ మీద తను వారిని బెదిరించి టీడీపీలోకి చేరేటట్టు చేసాడని నిందలు వేస్తున్నా రన్నారు.అదేవిధంగా ఆ పార్టీ మారిన కుటుంబ సభ్యులలోని ఒ వ్యక్తికి సీఐకు పరిచయం ఉండటంతో ఆ వ్యక్తి కూతురు ఆరోజు పుట్టినరోజు సందర్భంగా సీఐ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు.దానిని సీఐ టీడీపీ నాయకులకు పార్టీలో చేరినందుకు కేక్ కట్ చేసి తినిపించారంటూ అసత్య ప్రచారాలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారన్నారు..అదేవిధంగా ఇప్పటి దాక మా పయ్యావుల కేశవ్ పై నీవు 5 సార్లు పోటీ చేసినా 4 సార్లు ఓడిపోయావు అయినా నీకు బుద్ధిరాలేదు.వైసీపీ అధికారంలో ఉన్న పుడు నీవు అదే పోలీసు అధికారులకు కేక్ కట్ చేసి వారికి తినిపించావు కదా ఆ రోజు నీవు చేసింది తప్పు కాదు గానీ సీఐ ఒక చిన్న పాపకు కేక్ కట్ తినిపించడం తప్పా అని అన్నారు.అనంతరం మండల నాయకులు పుట్టా నరేష్ మాట్లాడుతూ.. గతంలో వైసీపీ ప్రభుత్వం లో కూడేరు మండ లంలో భూకబ్జా దారులు అంటేనే కేరాఫ్ అడ్రస్ విశ్వేశ్వరరెడ్డి కుమారుడు ప్రణయ్ రెడ్డి అని అంటారు.వాటికి నిద ర్శనం కమ్మూరు సర్వేనేబర్ 551,552,553 లో 12ఎకరాల 50 సెంట్ల భూమిని అనంతపుర ంకు చెందిన సురేష్ బాబు భార్యది కాదా... వారి భూమి మీ కుమారుడు ప్రణయ్ రెడ్డి వారి స్నేహితుని పేరు మీద ఒక తెలియని ఆమెను అడ్డు పెట్టుకొని

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించలేదా... ఆ కేసులో మీ కుమారుడు కొందరు మండల వైసీపీ నాయకులు కలిసి చేస్తే విషయం తెలిసి వారిమీద కేసు పెట్టడం జరిగింది.అకేసులో నీ కొడుకుని మరియు కొందరిని తప్పించేందుకు కలగళ్ల గ్రామానికి చెందిన ఒక దళిత వ్యకి మీకోసం సబ్ జైలుకు వెళ్ళ లేదా..అలాగే ఆరవకూరు గ్రామంలో మీ పార్టీకి చెందిన ఒక వికలాంగుడు పొల ంలో కబ్జా దారులుకు నీ కుమా రుడు కొమ్ముకాయ లేదా ..వారు కుటుంబ సభ్యులు మీ పార్టీ అధినాయకుడు వైస్ జగన్ ను మాకు న్యాయం చేయాలని కోరు కోలేదా..ఇలా చెప్పుకుంటూ పోతే అనేకమై నవి ఉన్నా యన్నారు..అలాగే గత వైసీపీ అధికారంలో వున్నప్పుడు అక్రమం గా ఇప్పేరు శివమ్మ,కూడేరు సర్పంచ్ లలితమ్మ దళిత మహిళ అనుకోకుండా కేసులు పెట్టలేదా అని అన్నారు.ఇప్పటికైనా నిజాని జాలు తెలుసుకోవాలని, అసత్య ఆరోపణలు మానుకోవాలని వైసీపీ నాయ కుల్ని హెచ్చరిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

దివ్యాంగులకు పారదర్శకంగా సర్టిఫికెట్లు మంజూరు చేయాలి

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 12 ప్రభాతవార్త

సదరం సర్టిఫికెట్స్‌లో అప్పీలు చేసుకున్న దివ్యాంగులందరికీ పారదర్శకంగా తనిఖీలు చేసి సర్టిఫికెట్లు మంజూరు చేయాలని ఏపీ దివ్యాం గుల హక్కుల పోరాట సమితి నేతలు డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లా ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశాన్ని సంత్ గురు రవిదాస్ కాలనీ, ఉప్పర పల్లి పంచాయతీలో దివ్యాంగుల ఆఫీసులో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉమ్మడి అనంత జిల్లా కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిం చారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా గత ఆగస్టు నెలలో 9600 మందికి పింఛన్ నిలుపుదల నోటీసులను ఆయా సచివాలయాల ద్వారా దివ్యాంగులకు నోటీసులను అందజేసింది.

అయితే ఇందులో ఎంతోమంది అర్హత కలిగిన దివ్యాంగులు ఉండటంతో ఇదే ఆగస్టు నెలలో దివ్యాంగుల సంఘాల ఆధ్వర్యంలో 21వ తారీఖున జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ధర్నా నిర్వహించారు. దీనికి స్పందిం చిన ప్రభుత్వం మరొకసారి ఎంపీడీవో, మున్సిపల్ ఆఫీసులకు అప్పీళ్లకు అవకాశం కల్పించింది. ఇందులో 9600 మందికి గాను 8690 మంది అప్పిళ్లకు వెళ్లడం జరిగింది. వీరందరికీ బు ధ, గురు, శుక్ర వారాల్లో కేటా యించిన హాస్పి టల్స్‌లో పున పరిశీలన చేస్తూ ఉన్నారు. ఈసారైనా అర్హత కలిగిన దివ్యా ంగుల కు ఎటు వంటి పరిస్థి తుల్లోనూ పింఛన్ పోకూ డదు అనేది మా అసోసియేషన్ తర పున వాదన. దయచేసి అందరికి పారదర్శ కంగా

నిరసన వ్యక్తం చేస్తున్న దివ్యాంగులు

పింఛన్‌లను చెక్ చేసి సదరం సర్టిఫికెట్స్ అందజేసి యథావిధిగా పింఛన్లు అంద జేయాలి. ఈ కార్యక్రమంలో బదిర సంఘం జిల్లా అధ్యక్షుడు పక్కిరప్ప, గుంతకల్, తాడి పత్రి, సింగనమల నియోజ కవర్గం అధ్యక్షులు సర్వేష్, రామిరెడ్డి, ఈశ్వర్ మరియు వికలాంగుల సహాయ కుడు సుధాకర్‌తో పాటు ఈసీ మెంబర్లు నరేంద్ర, శ్రీనివాసులు, రాజు, శివన్న, షరీఫ్ ఇతర దివ్యాం గులు పాల్గొన్నారు.

అనంతపురం నగరంలోని ఎన్జీవో హోమ్‌లో ఘనంగా జుగల్బందీ పుస్తకావిష్కరణ

అనంతపురం, అక్టోబరు 12 ప్రభాతవార్త బ్యూరో

అంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని ఎన్జీవో హోమ్‌లో ఆదివారం సీనియర్ కవి, సాహితీ విమర్శ కుడు, తెలుగు పండితుడు నందవరం కేశవరెడ్డి రచించిన జుగల్బందీ పుస్తకా విష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షుడు బి.ఈశ్వర్ రెడ్డి అధ్యక్షత వహించగా, సుప్రసిద్ధ సాహిత్య విమర్శకుడు రాచపాలెం చంద్రశేఖరరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విశిష్ట అతిథిగా ప్రముఖ కథా నవల రచయిత శాంతి నారాయణ, గౌరవ అతిథిగా గల్పికా రచయిత తరిమెల అమర్నాథ్ రెడ్డి హాజరయ్యారు. పుస్తక పరిచ యాన్ని ప్రముఖ కవి, విమర్శకుడు తూముచర్ల రాజారాం చేశారు. ఆత్మీయ ప్రవచనాలు ప్రముఖ కవులు వి.చంద్రశేఖర శాస్త్రి, యాములపల్లి నర్సిరెడ్డి అందించారు. కార్యక్రమాన్ని అరసం జిల్లా కార్యదర్శి తన్నీరు నాగేంద్ర సమర్థంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. సమా జానికి ఉపయోగ పడే అనేక రచనలు చేసిన నందవరం కేశవరెడ్డి జుగల్బందీ ద్వారా సాహిత్యంలోని అన్ని విభాగాలను కలిపి ఒక కొత్త దిశను చూపించా

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

రని, ఈ పుస్తకం సాహిత్య ప్రపంచంలో విశిష్ట స్థానం సంపాదిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనప్రియ కవి ఏలూరి వెంగన్న, అప్పి రెడ్డి హరినాథ్ రెడ్డి, మధుర శ్రీ, రియాజుద్దీన్, కుంచె లక్ష్మినారాయణ, చొప్పా వీరభద్రప్ప, అనితమ్మ, పేరిందేవి నిర్మలారాణి, టి.వి రెడ్డి, జిల్లా వ్యాప్తంగా ప్రముఖ కవులు, రచయితలు, సాహితీ అభిమానులు హాజరయ్యారు.

సిపిఐ ఆధ్వర్యంలో ఐదుకల్లు సదాశివన్ 37వ వర్ధంతి

స్వాతంత్ర సమరయోధులుగా హరిజన ఉద్యమ నాయకులగా గుర్తింపు - వేల ఎకరాల శివాయ జమ భూమిని పేద ప్రజలకు పంచడంలో కీలకపాత్ర - సిపిఐ నాయకులుగా, ఎమ్మెల్సీగా జిల్లా ప్రజలకు విశేష సేవలు - సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్

కళ్యాణదుర్గం అక్టోబర్ 12 ప్రభాతవార్త

స్వాతంత్ర ఉద్యమ నాయకులు, హరిజన ఉద్యమ నిర్మాత, వేల ఎకరాలు శివయజమా భూమిని పేద ప్రజలకు పంచిన భూ పోరాట యోధులు కామ్రేడ్ ఐదుకల్లు సదాశివన్ సేవలు చిరస్మరణీయమని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ సహాయ కార్యదర్శి నరసింహులు అన్నారు. మాజీ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్సీ కామ్రేడ్ ఐదుకల్లు సదాశివన్ 37వ వర్ధంతి సందర్భంగా ఆదివారం కళ్యాణదుర్గంలోని సిపిఐ కార్యాలయంలో సదాశివను చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ ఉద్యమానికి స్ఫూర్తి కలగజేయడం ఆ మహా వ్యక్తికే సాధ్యమైం దన్నారు. హరిజన హాస్టల్ ను స్థాపించి బహుజనులకు విద్యను అందించిన ఘనత సదాశివన్ దే అన్నారు. ఆయన మేనేజర్ గా స్థాపించిన కేశవ విద్యానికేతన్ ను డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ ప్రారంభించారన్నారు. రైతాంగ సమస్యల పైన ఎన్జీ రంగాతో కలిసి రైతులతో అనేక సదస్సులు నిర్వహించారన్నారు. జిల్లాలో మొదటిసారి కమ్యూనిస్టు సభ్యత్వం స్వీకరించిన వ్యక్తి కామ్రేడ్ ఐదుకల్లు సదాశివనన్నారు. కామ్రేడ్ సదాశివన్ జాతీయ ఉద్యమంలో 4 సంవత్సరాలకు పైగా జైలు జీవితం గడిపారన్నారు. బళ్లారి అలిపుర జైలులో జాతీయ ఉద్యమ నాయకులు రాజాజీ, భగత్ సింగ్ అనుయాయులు మహావీర్ సింగ్ తో పరిచయాలు ఏర్పడ్డాయన్నారు. పేరూరు, బైరవాణి తిప్ప, చన్నరాయగుడి, పెన్నా ముకుధ్వతి, ప్రాజెక్టుల కోసం రైతు ఉద్యమాలను నడిపారన్నారు. ఇంతటి మహనీయుని ఆశయ సాధనే లక్ష్యంగా కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి బుడెన్, తిమ్మప్ప, మారుతి ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కోశాధికారి పవన్, గోపి, మోహన్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

సహాయం అందించిన పూర్వ విద్యార్థులు

బుక్కపట్నం, అక్టోబర్ 12, ప్రభాతవాత్త

సహ విద్యార్థి షంషీర్ భాష మృతి చెందడంతో ఆయన కుటుంబానికి ఆయన తోటి విద్యార్థులు ఆర్థిక సాయం అందించారు. మండల కేంద్రమైన బుక్కపట్నంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 1999 బ్యాచ్ చెందిన పూర్వ విద్యార్థులు తమ సహ విద్యార్థి అయిన షంషీర్ భాష బ్రతుకుతెరువు కోసం గల్ఫ్ దేశం వెళ్లి అక్కడ ప్రమాదవశాత్తు మృతిచెంది నట్లు తెలుసుకున్నారు. కాగా ఆయన కుమార్తె వివాహానికి తమ వంతు సహాయంగా రూ.70 వేల రూపాయలను అందించడం జరిగింది. నగదుతో పాటు ఒక రాకెట్ బియ్యం చీరను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించారు.

షంషేర్ భాష కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందిస్తున్న దృశ్యం

శ్రీఅశ్వత్థనారాయణస్వామికి పంచామృతాభిషేకాలు

పెద్దపప్పూరు, అక్టోబర్ 12 ప్రభాతవార్త

మండలంలోని చిన్నపప్పూరు సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన అశ్వ త్థంలో ఆదివారం ఉదయం శ్రీఅశ్వత్థ నారాయణస్వామికి అర్చకులు పంచా మృతాభిషేకాలు అర్చనలు, తదితర పూజలు నిర్వ హించారు. అలాగే శ్రీచక్ర భీమ లింగేశ్వరునికి అర్చకులు బాల సుబ్రమణ్యశర్మ పంచామృతా భిషేకాలు నిర్వ హించారు. అనంతరం స్వామి వారిని వివిధ రకాల పుష్పాలతో అలం కరిం చి మహామంగళహారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించు కున్నా రు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ సుబ్రమణ్యం, సిబ్బంది గుర్రప్ప, అరుణ్ పాల్గొన్నారు.

శ్రీఅశ్వత్థనారాయణస్వామికి పూజలు నిర్వహించిన దృశ్యం

జిల్లా గ్రంథాలయంలో ఉయ్ లవ్ రీడింగ్

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 12 ప్రభాతవార్త

జాయింట్ కలెక్టర్, జిల్లా గ్రం థాలయ సంస్థ పర్సనల్ ఇం చార్జ్ శివనారాయణ శర్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రమ అధ్వర్యంలో జిల్లా కేంద్ర గ్రంథాలయం అనంత పురంలోఆదివారం ఉదయం 10 గంటలకు ఉయ్ లవ్ లర్నింగ్ నిర్వహించారు. ఇందులో భాగంగా పుస్తక సమీక్ష రచయిత పరిచయం డాక్టర్ బి.వి పట్టాభిరామ్ రాసిన గుడ్ స్టూడెంట్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా, రిటైర్డ్‌ఉపాధ్యాయుడు శ్రీరాములు, రిటైడ్ ఎక్సేంజ్ డిఎస్పి పి.హరి సార్, డాక్టర్ అంకె రామలిం గయ్య పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థుల చేత పుస్తక పఠనం చేయించి, కథలు చెప్పించి పుస్తక విశ్లేషణ చేసి వీరిలో జ్ఞాపకశక్తిని పెంపొందించడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ గ్రంథాలయాధికారి పి.కమ్మన్న, డి.గోవిందు సహాయ గ్రంథాలయా ధికారి, ముత్యాలమ్మ, శివమ్మ మొదలగు వారు పాల్గొన్నారు.

ఉయ్ లవ్ రీడింగ్ కార్యక్రమంలోని దృశ్యం

పలు వివాహ వేడుకలకు హాజరైన దండు శ్రీనివాసులు

శింగనమల, అక్టోబర్ 12 ప్రభాతవార్త

శింగనమల నియోజకవర్గ పరి ధిలోని పలు వివాహ వేడుకలకు ఆదివారం శింగనమల మార్కెట్ యార్డు చైర్మన్ దండు శ్రీనివా సులు హాజరయ్యారు. శింగన మల బోయ వీరాంజినే యులు కుమార్తె వివాహానికి శివపురం గ్రామానికి చెందిన చిన్న తిరు పతయ్య కుమారుడు వివా హానికి బుక్కరాయ సముద్రం మండలం కొండాపురం మల్లయ్య కుమారుడు వివాహానికి గార్లదిన్నె మండలం మర్తాడుగ్రామం గొరకాటి వెంకటేష్‌కుమార్తె వివాహానికి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖ సంతోషా లతో ఉండాలని ఆ దేవున్ని కోరుతున్నట్లు తెలిపారు. ఆయన వెంట టిడిపి సీనియర్ నాయకులు దాసరి గంగాధర్, నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ ఆదినారాయణ, చలమయ్య, శింగన మల ఆయకట్టు అధ్యక్షులు బోయ సత్య నారాయణ, మట్లగొంది అనీల్‌కు మార్, బండి పరుశురామ్, బెస్త నారా యణస్వామి, చిన్న జలాలపురం సుధాకర్, బండి వెంకటనారాయణ, ముంత వెంకటేష , తరిమెల మహేష్, రాము, చెన్నప్ప, సోమశేఖర్, యోగ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న దండు శ్రీనివాసులు

మండలంలో పలు వివాహ వేడుకలకు హాజరైన పయ్యావుల శ్రీనివాసులు

కూడేరు, అక్టోబర్ 12 ప్రభాతవార్త

స్థానిక మండల కేంద్రంలోని కూడేరు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రామ గౌని జయప్రకాష్ గౌడ్, నాగల క్ష్మి అను వీరి పెద్ద కుమార్తె లి ఖిత వివాహం స్థానిక టిటిడి కళ్యాణ మండపంలో అంగరంగ వైభవంగా జరిగి ంది.ఈ వివాహ వేడుకకు ముఖ్య అతిథులుగా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సోదరుడు పయ్యావుల శ్రీనివాసులు మరియు తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిం చారు.ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా తెలు గుదేశం పార్టీ నాయకులు, పలు రాజకీయ పార్టీ నాయకులు, ప్రభుత్వ అధి కారులు,సమస్త బంధు మిత్రులు శ్రేయోభిలాషులు,స్నేహితులు పాల్గొన్నారు..

నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న పయ్యావుల శ్రీనివాసులు

వివాహ వేడుకకు హాజరైన వైఎస్ఆర్‌సిపి నేతలు

నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న వైఎస్ఆర్‌సిపి నాయకులు

శింగనమల, అక్టోబర్ 12 ప్రభాతవార్త

మండల పరిధిలోని శివపురం గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు పి.తిరు పతయ్య కుమారుడు లక్ష్మినారా యణ, భార్గవిల వివాహా నికి ఆదివారం వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరా మిరెడ్డి శింగనమల సమన్వయ కర్త సాకే శైలజానాథ్, ఆ పార్టీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి తరిమెల గోకుల్‌రెడ్డి, మండల కన్వీనర్ పూల ప్రసాద్‌లు హాజరైన నూతన వధువరులను ఆశీర్వదించారు.

వివాహ వేడుకకు హాజరైన గౌరు స్నేహారెడ్డి

శింగనమల, అక్టోబర్ 12 ప్రభాతవార్త

మండల పరిధిలోని శివపు రం గ్రామంలో వైఎస్ ఆర్‌సిపి నాయకులు తిరు పతయ్య కుమారుడు లక్ష్మినారాయణ-భార్గవి వివాహ వేడుకకు ఆది వారం మాజీ యాదవ కార్పో ఎషన్ చైర్మన్ సతీమణి గౌరు స్నేహారెడ్డి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఆమె వెంట పట్రా తిరుపతయ్య, పట్రా వెంకటరమణ, జక్కల రామ్‌చరణ్ యాదవ్, జెల్లి గోపి యాదవ్, రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న గౌరు స్నేహారెడ్డి

నలుగురు జూదరులు అరెస్ట్

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 12 ప్రభాతవార్త

తాడిపత్రి మండలం చిన్న పొలమడ గ్రామ శివారులోని ముళ్లపొదల్లో జూదమా డు తున్న వారిని ఆదివారం అరెస్ట్ చేసినట్లు రూరల్ సిఐ శివగం గా ధర్‌రెడ్డి తెలిపారు. జూద మాడుతున్నారన్న సమాచారం మేరకు సిబ్బందితో పాటు తాడిపత్రి సబ్ డివిజన్ స్పెషల్ టీంలతో దాడులు జరిపి జూదమా డుతున్న నలుగురిని అదుపులోకి తీసుకుని వారి నుండి 8,370 రూపాయ ల నగదును స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

జూదరులను అదుపులోకి తీసుకున్న దృశ్యం

10 మంది జూదరులు అరెస్ట్

- రూ.82,500 నగదు, 11 మోటర్‌సైకిళ్లు స్వాధీనం

యల్లనూరు, అక్టోబర్ 12 ప్రభాతవార్త

యల్లనూరు మండలం మల్లాగుండ్ల గ్రామ శివారులోని చిత్రావతి నది సమీపంలోని ముళ్ళపొదల్లో జూదం అడుతున్న వారిని ఆదివారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ రామాంజనేయరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ జూదమాడుతున్నారన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి జూదమాడుతున్న 10 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 82,500 రూపాయల నగదుతో పాటు 11 మోటర్‌సైకిళ్లను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. మరో ముగ్గురు వ్యక్తులు పారిపోయినట్లు ఎస్ఐ తెలిపారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

స్వాధీనం చేసుకున్న అక్రమ మద్యంతో ఎక్సైజ్ శాఖ సిబ్బంది

అనంతపురం వైద్యం, అక్టోబర్ 12 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోకి అక్రమంగా తరలించిన 30 బాక్స్ లలో నిల్వ చేసిన 2880 టెట్రా ప్యాక్ కర్ణాటక మద్యాన్ని ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ జయనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో స్వాధీనం చేసుకుని నిందు తుడు పెద్దినేని వెంకటపతి ని అరెస్ట్ చేసినట్లు తెలిపారు.ఈ సంధర్భంగా అనంతపురం ఎక్సైజ్ స్టేషన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎక్సైజ్ సూపరిండెండెంట్ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రం బాగేపల్లి నివాసి కిషోర్ వద్ద నుండి తక్కువ ధరకే మద్యం కొనుగోలు చేసి, అనం తపురం లోని తన స్నేహితుడు కావడి నాగేంద్రకు అధిక ధరకు విక్రయి ంచేందుకు తెచ్చినట్లు, గత సంవత్సరం నుండి ఇలాంటి అక్రమ మద్యం రవాణా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించామన్నారు. ఇతర రాష్ట్రాల మద్యాన్ని నిల్వ చేయడం రవాణా చేయడం విక్రయాలపై కఠిన చర్యలు కొనసాగిస్తామని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, ఎస్సై జయ నరసింహ తదితరలు పాల్గొన్నారు

వివాహ వేడుకకు హాజరైన రమేష్‌రెడ్డి

వధూవరులతో రమేష్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 12 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపం లోని పుట్లూరురోడ్డులో వున్న ఏఎన్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం జరిగిన వివాహవేడు కకు వైసిపి రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఆయన వెంట పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు వున్నారు.

అమడగూరులో ఘనంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ శతాబ్ది ఉత్సవాలు

కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

అమడగూరు, అక్టోబర్ 12 ప్రభాతవార్త

అమడగూరు మండల కేంద్రంలో ఆదివారం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్త చింతా శరత్‌కు మార్‌రెడ్డి మాట్లాడుతూ సం ఘం స్థాపన నుండి నేటి వరకు వంద సంవత్సరాల ప్రయాణంలో ప్రతి మండలంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సం ఘ శతాబ్ది ఉత్సవాల కార్యక్రమాలు నిర్వహించాలని సంఘ నిర్ణయి ంచిందన్నారు. సమాజ నిర్మాణం, సంస్కృతి పరిరక్షణ, సేవా భావం – ఇవే సంఘం యొక్క లక్ష్యాలని తెలిపారు. దేశవ్యాప్తంగా విద్యా రంగంలో ఏబివిపి, ధార్మిక రంగంలో విశ్వహిందూ పరిషత్, కార్మిక రంగం లో బిఎం ఎస్, సేవా రంగంలో సేవా భారతి, ఉపాధ్యాయ రంగంలో ఏయుపిఎస్, రాజకీయ రంగంలో బిజెపి వంటి అనేక సంస్థలు సంఘ ప్రేరణతో దేశ సేవలో భాగమవుతున్నాయన్నారు. 500 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న అయోధ్య శ్రీరామమందిర నిర్మాణం కూడా సంఘ స్వయ ంసేవకుల త్యాగం, కృషితోనే సాధ్యమైందన్నారు. ఈ రోజు దేశంలో 1.5 లక్షలకుపైగా సేవా కార్యక్రమాలు సేవా భారతి ఆధ్వర్యంలో జరుగుతు న్నా యన్నారు. వంద సంవత్సరాలుగా సంఘం దేశానికి వేలాది నాయకుల ను, కార్యకర్త లను అందించిందన్నారు. వారిలో ఈరోజు దేశానికి ఇద్దరు ప్రధాన మంత్రు లు, 25 మంది ముఖ్యమంత్రులు, వేలాది మంది ప్రజాప్ర తినిధులు ఉన్నారన్నారు. భారతదేశం ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్నదంటే, దానికి మూలం సంఘం ఆలోచన, ప్రేరణ, సేవా భావ మే అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సున్నపాలి చంద్ర, రాము, బొట్టుస్వామి, ఇందుకూరి సురేందర్‌రెడ్డి, శేఖర, డాక్టర్ లక్ష్మి నారాయణ, నవీన్‌కుమార్, రంగారెడ్డి, లక్ష్మీపతి, సుబ్బిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడు భారతీయ భీమ్ సేన ఆధ్వర్యంలో ఆమరణ నిరాహారదీక్ష

మాట్లాడుతున్న నాయకులు

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 12 ప్రభాతవార్త

భారతీయ భీమ్ సేన తాడిపత్రి కమిటీ ఆధ్వర్యంలో సేవ్ ఆర్డీటి సేవ్ అనంత ఆమ రణ నిరాహార దీక్ష కార్య క్రమాన్ని సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమీప ంలోని ఫాదర్ విన్సెంట్‌ఫెరర్ విగ్రహం వద్ద చేపట్ట నున్నట్లు నాయకులు పేర్కొ న్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో నాయకులు అప్పేచెర్ల ప్రసాద్, శంకర్, వి.మద్దిలేటి, హరి, అశోక్ లు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయినటువంటి ఆర్డీటి సంస్థకు కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యువల్ చేయాలని ఈ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టడం జరుగుతోందన్నారు. కావున జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఆర్డీటి సంస్థను కాపాడుకోవడం మనందరి బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరు ఆర్డీటి సంస్థను కాపాడుకోవాలని అలాగే స్వచ్ఛందంగా చేస్తున్నటువంటి ఈ ఆమరణ నిరాహార దీక్షకు ప్రతి ఒక్కరు హాజరుకావాలని వారు పిలుపునిచ్చారు.

పేదలకు అండగా ప్రభుత్వం

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బాలకృష్ణ

హిందూపురం అక్టోబర్ 12 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తోందని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి సంబంధించి 69 మంది లబ్ధిదారులకు 45 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే బాలకృష్ణ పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే బాలకృష్ణ మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ ద్వారా ఎన్నో కుటుంబాలకు లబ్ధి చేకూరుతోందని అన్నారు. కుటుంబంలో ఎవరైనా అనారోగ్యానికి గురైతే ఆసుపత్రిలో ఖర్చుచేసిన నిధులలో 70 సీఎంఆర్ఎఫ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లబ్ధిదారులతో ఎమ్మెల్యే బాలకృష్ణ.

పేదవాడి గొంతుక ఐదుకల్లు సదాశివన్ - వర్ధంతి సభలో డి.జగదీష్

అనంతపురం, అక్టోబరు 12 ప్రభాతవార్త బ్యూరో

పేదవాడి సమస్యను పాలక వర్గాల దృష్టికి తీసుకెళ్లే గొంతుకగా పనిచేసిన కామ్రేడ్ ఐదుకల్లు సదాశివన్ నేటి యువతకు ఆదర్శప్రాయుడని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ అన్నారు. ఆదివారం అనంతపురం నగరంలో సిపిఐ కార్యాలయంలో నగర కార్యదర్శి ఎన్.శ్రీరాముల అధ్యక్షతన ఐదుకళ్ళు సదాశివన్ 37 వర్ధంతి సభ నిర్వహించారు. సదాశివన్ కు సిపిఐ, రైతు సంఘం,ఏఐటియుసి, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్,మహిళా సమాఖ్య ప్రతి నిధులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ.. భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావం నుండి క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా మెలిగిన ఐదు కళ్ళు సదాశివన్, వి.కె.ఆదినారాయణ రెడ్డి, నీలం రాజశేఖర్ రెడ్డి, తరిమెల నాగిరెడ్డి, గుత్తి రామకృష్ణ తదితరుల సమకాలీకుడిగా పేదవాడి పక్షాన పోరాటాలు చేసిన యోధుడిగా సదాశివన్‌కి పేరు నిలిచిపోయిందన్నారు. పదవులు కాదు సమాజంలో మార్పు కోసం పని చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన వారిలో ఐదుకల్లు సదాశివన్ ఒకరిని గుర్తు చేశారు. వారి కుటుంబ సభ్యులు కూడా పార్టీకి సేవలు అందిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నేటి ప్రభుత్వాలు పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాల అమలుకు నాటి కమ్యూనిస్టుల ఉద్యమాలే స్ఫూర్తిదాయకమని ప్రతి ఎన్నికల్లో రాజకీయ పార్టీలు మేనిఫెస్టో తయారీలో మనం సూచించిన పథకాలనే పెడుతున్నారన్నారు. వందేళ్ళ చరిత్ర కలిగిన కమ్యూనిస్టు పార్టీలో అలాంటి మహానుభావులు పనిచేయ డంతోనే మనుగడ సాగిస్తున్నామన్నారు. జమీందారు వ్యవసకు వ్యతిరేకంగా ఫ్యూడలిజానికి ఎదురెడ్డిన ఎర్రజెండా ఉద్యమాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయి అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.జాఫర్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుడు ఐదుకళ్ళు సదాశి వన్ జిల్లాలో భూస్వాస్థ్య ముల ఆధీనంలో ఉన్న మిగులు భూములు అర్హులై న పేదల కు దక్కాలనే నినాదాన్ని సదాశి వన్ నిజం చేశారని అదేవి ధంగా పేదల హక్కుల సాధనకు కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ కార్యరూపాన్ని రూపొందించి పేదల సంక్షేమ పథకాలను సాదించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణ స్వామి మాట్లాడుతూ.. సదాశివన్ జీవిత, జీవనం సమాజానికి స్ఫూర్తిదాయకమని స్వార్థ పరుల పాలకుల పాలనలో పేదలు ఎదుర్కొంటున్న సమస్యల పై ప్రజా పక్షాన పోరాటం చేసిన పెద్ద విప్లవ యోధుడని నారాయణస్వామి కొనియాడారు. ప్రస్తుత తరుణంలో ప్రజాస్వామ్యానికి ముప్పు వాటిల్లిందని సదాశివన్ గారి ఆశయాలతో పోరాటం చేయాలని నారాయణస్వామి పిలుపు నిచ్చారు. ఐదుకళ్ళు సదాశివన్ తనయుడు రవీంద్రనాథ్, సిపిఐ జిల్లా జిల్లా సహాయ కార్యదర్శులు సి.మల్లికార్జున, జె.రాజారెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు కేశవరెడ్డి, వికె.ట్రస్ట్ అధ్యక్షులు వి.కె.రంగారెడ్డిలు, న్యాయవాది వేణుగోపాల్ డాక్టర్ చెన్నకేశవులు సంతాప సభలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సభ్యులు సి.లింగమయ్య, బి.రమణయ్య, శ్రీశైలం రాజేష్ గౌడ్, జాన్సన్ బాబు, సంతోష్ కుమార్,ఈ. కుల్లాయిస్వామి, నగర సహాయ కార్యదర్శి వి. కృష్ణుడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంతు రాయుడు, సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు ఈశ్వరయ్య, బాగ్యమ్మ, అల్లీపీరా, రామాంజనేయులు, జయలక్ష్మి, వరలక్ష్మి, రాజు, మంజునాథ, ఆనంద్, జానికి, యశోద, వెంకట రాముడు, మున్నా,ఆఫారి తదితరులు వర్ధంతి సభలో పాల్గొన్నారు.

వర్ధంతి సభలో నివాళులు అర్పిస్తున్న డి.జగదీష్ తదితరులు

ఏఆర్ కానిస్టేబుల్ గొడవకు ఎమ్మెల్యేకి ఎలాంటి సంబంధం లేదు : అర్బన్ డిఎస్పి శ్రీనివాసరావు

అనంతపురం కలెక్టరేట్ సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని ఒక అపార్ట్మెంట్లో చిన్నపిల్లల మధ్య జరిగిన గొడవ ఆడవారి గొడవల వరకు తలెత్తింది. ఈ గొడవలలో ఏఆర్ కానిస్టేబుల్ హరినాథ్ పైన ఎమ్మెల్యే సురేంద్రబాబు అనుచరులు దాడి చేసినారని ఆరోపణ చేయడము కొన్ని పత్రికలలో అసత్యా ప్రచారాలు రాయడం సమంజసం కాదని డిఎస్పి శ్రీనివాసరావు ఈ సందర్భంగా విలేకరులకు తెలియజేశాడు. ఆదివారం నాలుగో పోలీస్ స్టేషన్లో పత్రికా విలేకరుల సమావేశంలో డిఎస్పి అనేక అంశాలను వెల్లడించారు. అనంతపురం ఏ.ఆర్ కానిస్టేబుల్ హరినాథ్ మరియు భువన్ చక్రవర్తి కుటుంబాలు గొడవపడటంపై పోలీసులు శనివారమే రెండు వైపులా కేసులు నమోదు చేసినా. ఎలాంటి కేసులు నమోదు చేయలేదని అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని ఆయన అన్నారు. కేసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ కాపీ కూడా ఆయన చూపించారు. ఈ కేసు పైన పూర్తి దర్యాప్తు చేసి గొడవలలో ఎంతటి వారు పాల్గొన్న కేసులు నమోదు చేస్తామని ఆయన అన్నారు. ఈ రెండు కుటు ంబాలు కూడా ఒకే భవనంలో రెండు వేర్వేరు పోర్షన్లలో నివసిస్తున్నారు. ఈ రెండు కుటుంబాల మధ్య గత కొన్నాళ్లుగా విబేధాలు ఉన్నాయి. ఈక్రమం లో చిన్న పిల్లలు క్రికెట్ ఆడు కునే విషయంలో శుక్రవారం, శనివారము, ఇరు కుటుంబాలు గొడవపడ్డాయి. వాదలాడుకుని ఒకరిపై ఒకరు భౌతికంగా కొట్టుకోవడం జరిగింది. ఇరు కుటుంబాలు ఒకరి పై ఒకరు ఫిర్యాదు చేయడంతో నాల్గవ పట్టణ పోలీసులు రెండు వైపులా శనివారమే కేసులు నమోదు చేశారని ఆయన చెప్పారు. వాస్తవాలు తెలుసుకోకుండా అవాస్తవాలు ప్రచారం చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. ఈ సమావేశంలో సీఐ. జగదీష్ పాల్గొన్నారు.

సమావేశంలో డిఎస్పి శ్రీనివాసరావు

ఉరవకొండ రూరల్ పోలీస్ సర్కిల్‌కు ఇన్‌స్పెక్టర్‌ను నియమించరా..?!

-మే 31వ తేదీన పదవీ విరమణ చేసిన రెగ్యూలర్ ఇన్‌స్పెక్టర్ - ప్రస్తుతానికి యుపీఎస్ పోలీస్ స్టేషన్ సీఐకే అదనపు బాధ్యతలు -రూరల్ సర్కిల్‌లో విడపనకల్లు, పాల్తూరు, వజ్రకరూరు, బెలుగుప్ప స్టేషన్లు

ఉరవకొండ, అక్టోబర్ 12 ప్రభాతవార్త

ఉరవకొండ రూరల్ పోలీస్ సర్కిల్‌కు రెగ్యూలర్ ఇన్‌స్పెక్టర్ నియామకం జరుగక 5 నెలలు గడిచిపోతోంది. రూరల్ సర్కిల్ పరిధిలో విడపనకల్లు, పాల్తూరు. వజ్రకరూరు, బెలుగుప్ప పోలీస్ స్టేషన్లు ఉన్నాయి. ఇక్కడ రెగ్యూలర్ సీఐగా పనిచేసిన సయ్యద్ చిన్నగౌస్ మే 31న పదవీ విరమణ చేయగా నాటి నుండి యుపీఎస్ పోలీస్ స్టేషన్ సీఐగా ఉన్న బి.మహానంది ఇంచార్జ్‌గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వివరాల్లోకి వెళితే... ఉరవకొండ నియోజకవర్గంలో ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు, బెలుగుప్ప, కూడేరు మండలాలు ఉండగా ఉరవకొండ అప్‌గ్రేడ్ పోలీస్ స్టేష న్‌కు బి.మహానంది, కూడేరు అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్‌కు రాజు సీఐలుగా కొనసాగుతున్నారు. నియోజకవర్గంలో మిగిలిన మూడు మండలాల్లో విడపనకల్లు మండలంలో విడప నకల్లుతోపాటు పాల్తూరు రెండు పోలీస్ స్టేషన్లు, వ జ్రకరూరు, బెలుగుప్ప పోలీస్ స్టేషన్లు ఉన్నాయి. జిల్లాలోనే ప్రత్యేక గుర్తిం పుగల, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఉరవకొండ నియోజకవర్గంలో రూరల్ పోలీస్ సర్కిల్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఉండగా ఐదు నెలలుగా రెగ్యూలర్ సీఐ నియామకం జరుగపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే ఏడాది నాలుగు నెలలు ముందుగానే జనవరిలో జరిగే అవకాశాలు ఉండగా కీలకమైన సర్కిల్‌కు రెగ్యూలర్ సీఐ లేకపోతే శాంతి భద్రతల విషయంలో పర్యవేక్షణ లోపించి అనేక సమస్యలు ఉత్పన్న మయ్యే పరిస్థితులు నెలకొనే అవకాశాలు కనబ డుతున్నాయి. రూరల్ సర్కిల్‌కు సీఐగా రావాలని కొందరు ప్రయత్నాలు సాగిస్తున్నా అవి ఫలించడంలేదని తెలుస్తోంది. ఇక్కడికి వివాద రహితులు, ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొని సమస్యలను చక్కదిద్దగల అనుభవజ్ఞులైన సీఐను నియమించాల్సి ఉంది.

ఉరవకొండ రూరల్ పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం

పాపంపేట ప్రజలకు అండగా నిలుస్తాను

ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ చేయకుండా నిలుపుదల చేయిస్తాం, మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి.

అనంతపురం రూరల్,
అక్టోబర్ 12 ప్రభాతవార్త :

అనంత రూరల్ మండలం పాపంపేట గ్రామ ప్రజలకు అండగా నిలుస్తానని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేయడాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్సార్సీపీ అధిష్టానం పిలుపు మేరకు రాప్తాడు నియోజకవర్గంలో కోటి సం తకాల సేకరణ కార్యక్రమాన్ని ఆదివారం అనంతపురం రూర ల్ మండలం పాపంపేట సమీపములోని ఒక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తోపు దుర్తి ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ప్రజల కోసం నాడు వైఎస్సార్సీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన మెడికల్ కళాశాలలను నేడు చంద్రబాబు ప్రైవేట్పరం చేస్తున్నా రని మండిపడ్డారు. 30 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వంద నంఎగ్గొట్టారన్నారు. మహిళలకు నెలకు రూ. 1,500 ఇస్తామని చెప్పి వంచించారన్నారు. టీడీపీ ఎమ్మెల్యేలు విపరీతమైన ధన దాహంతో అక్రమవసూళ్లు, అరాచకాలకు తెరలేపారన్నారు. కూటమి ప్రభు త్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలపై తీవ్ర వివక్ష చూపిస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ సంతకాలు చేయాలితోపుదుర్తి ప్రకాష్రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ప్రతి ఒక్కరూ సంతకాలు చేయాలని పిలుపునిచ్చారు. సూపర్ సిక్స్ తో పాటు 200 హామీలు ఇచ్చిన చంద్ర బాబు కేవలం 23 పథకాలు పాక్షికంగా అమలు చేశారన్నారు. కళ్లు ఆర్పకు ండా అపద్దాలు చెప్పడంలో చంద్రబాబు తనకు తానేసాటిఅని మరో సారి నిరూపిం చుకున్నారన్నారు. జగనన్న ముఖ్యమంత్రి కాకముందు ఆపేసిం దన్నారు. కేవలం 11 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ఉండేవన్నారు. ఆయన వచ్చిన తర్వాత 17 కొత్త కళాశాలలను తీసుకొచ్చారన్నారు. ఈ క్రమం లో ఏటా 5 వేలమంది పేద విద్యార్థులు ఉచితంగా వైద్యవిద్య చదువుకునే అవకా శాన్ని కల్పించారన్నారు. కూటమిప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్తమె డికల్ కళాశా లల నిర్మాణాలను ఇప్పుడు చేసేందుకు ప్రైవేట్పరంపూనుకుందని, ప్రభుత్వ చర్యలను వ్యతిరేకిం చాలని పిలుపునిచ్చారు. దోచుకోవడంలో రాప్తాడు ఎమ్మెల్యేపరిటాల సునీత రాష్ట్రంలోనే ఆల్టైంరికార్డ్, సాధిస్తోం దన్నారు. ఒక్కపాపంపేటలోనే రూ.వేల కోట్లవిలువైన 500 ఎకరాలకు పైగా శోత్రియంభూములను తన బంధువులపేరుపై అక్రమంగా జీపీఏ చేయించు కున్నారన్నారు. హంద్రీనీవా కాలువకు లైనింగ్ వేయడంవల్ల నియోజ కవర్గంలో భూగర్భజలాలు అడుగంటి 2 లక్షల ఎకరాలకు నీరు అం దకుండా పోతోందన్నారు. పరిటాల సునీత ఇచ్చినలేఖ వల్ల 50 వేల పేదల గృహ నిర్మాణాలు ఆగిపోయా యన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వరలక్ష్మి, వైస్ ఎంపీపీ చియ్యేడు కృష్ణారెడ్డి, సత్యసాయి జిల్లా కార్యదర్శి నీరు గంటి నారాయణరెడ్డి, మండల కన్వీనర్లు పవన్ కుమార్, గోవింద్ రెడ్డి, వివిధ అనుబంధ సంఘాల అధ్య క్షులు గంగులకుంట సుధీర్ రెడ్డి, మూలి లోకనా థ్ రెడ్డి, మహమ్మద్ రఫీ, మాధవరెడ్డి, మాజీ మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి అపర్ణ, రాచనపల్లి సర్పంచ్ ఆంజనేయులు యాదవ్, వైఎస్ఆర్సిపి నాయకులు భానుకోట శివ, పూజారి రామ్మోహన్, మాదన్న యాదవ్, నాగభూషణ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, నబి రసూల్, అంజన రెడ్డి, బండి రవికుమార్, కాటమయ్య, జనార్దన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, అధిక సంఖ్యలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రకాష్ రెడ్డి

సమావేశానికి హాజరైయిన వైసీపీ నాయకులు కార్యకర్తలు

వైసిపి హయాంలో వైద్య కళాశాలల నిర్మాణాలు మొండి గోడలకే పరిమితం

- అభివృద్ధిలో హిందూపురాన్ని ప్రథమ స్థానంలో నిలుపుతా - ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

చిలమత్తూరు, అక్టోబర్ 12 ప్రభాతవార్త

గత వైసిపి ప్రభుత్వ హయాంలో వైద్య కళాశాలల నిర్మాణాలు కేవలం మొండి గోడలకే పరిమితమయ్యాయని, అప్పటి వైసిపి ప్రభుత్వ పాలన తీరుపై హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ విమర్శించారు. నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఆదివారం తుమ్మలకుంటలోని ప్రభుత్వ చౌకధాన్యపు దుకాణాల్లో ఆయన చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందచేశారు. అనంతరం గ్రామంలోని పలు ఇళ్లకు స్వయంగా వెళ్ళి వారి వారి కుటుంబాలకు సంబంధించి సంక్షేమ పథకాలు పింఛన్, తల్లికి వందనం, రాయితీతో వస్తున్న గ్యాస్, ఉచిత బస్సు ప్రయాణం తదితర సంక్షేమ పథకాలను మహిళలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ అర్థాంతరంగా ఆగిన మెడికల్ కళాశాల లపై కూటమి ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తూ వాటిని కొలిక్కి తేవడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. పారిశ్రామిక అభివృద్ధితో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించవచ్చని తాను దానిపై దృష్టి పెట్టినట్లు తెలియజేశారు. ఎయిర్ స్పేస్, రేమాండ్స్ కంపెనీ, తదితర వాటిని ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నట్లు ఆయన వివరించారు. అనంతరం గ్రామస్తులు డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని ఆయనకు తెలియజేశారు. ఇండోర్ స్టేడియం కావాలని చిలమత్తూరుకు చెందిన కొంతమంది యువకులు ఎమ్మెల్యే బాలయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ శ్రీనివాసులు, కోఆర్డినేటర్ రంగారెడ్డి, రాష్ట్ర ఎస్సి కార్పోరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్, రాష్ట్ర వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్ శ్రీదేవి, తెదేపా నాయకులు నాగరాజు, గౌరీశంకర్, అంజినప్ప, చంద్ర, బాలాజీ, విశ్వనాథ్‌రెడ్డి, నందీశప్ప, అశ్వర్థప్ప, తిప్పారెడ్డి, లక్ష్మీనర సప్ప, కృష్ణమూర్తి, మల్లి, నంజుండప్ప, సింగిల్ విండో అధ్యక్షురాలు చెన్నమ్మ, జనసేన మండల కన్వీనర్ చిన్నప్రవీణ్, ఎల్ఐసి వెంకటరమణ, అగ్గి శ్రీనివాసులు, లక్ష్మణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డును అందచేస్తున్న ఎమ్మెల్యే బాలకృష్ణ

మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలకృష్ణ

పెరటి తోట పెంపకంతో...ప్రజారోగ్యం - ఎంపి అంబికా లక్ష్మీనారాయణ

గుత్తి, అక్టోబర్ 12 ప్రభాతవార్త

సేంద్రియ పద్ధతిలో, ఇంటి పెరటిలో సాగు చేస్తే ఆకుకూరలు కూరగాయల వల్ల ప్రజారోగ్యం మెరుగుపడుతుందని అనంతపురం ఎంపి అంబిక లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. గుత్తి పట్టణంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు ఓబులేసు, జ్యోతి దంపతులు తమ ఇంటి పెరటి ప్రాంతంలో సాగు చేస్తున్న పళ్ళ చెట్లను, ఆయుర్వేదిక్ మొక్కలను, ఆకుకూరలు కూరగాయల మొక్కలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వారిని అభినందించారు. ఇంటి వద్దనే ఉంటూ సహజంగా తోట ఏర్పాటు చేసుకొని ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. ఇంటి ఆవరణలో ఈ విధంగా మొక్కల పెంపకం ద్వారా ఆక్సిజన్ అందుతుందని ఎంపి పేర్కొన్నారు. అనంతరం ఆ దంపతులు ఎంపికి మొక్కలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సంఘం అధ్యక్షుడు పిల్లెలి కృష్ణయ్య, టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జ్ శ్రీకాంత్‌చౌదరి, మాజీ ఎంపిపి వీరభద్రగౌడ్, జయరాముడు, లాల్ శేఖర్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

పెరటి తోటను ఎంపి పరిశీలిస్తున్న దృశ్యం

సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ సౌజన్యంతో డే అండ్ నైట్ విజన్ డ్రోన్లు ఏర్పాటు

సిసి టివి ప్రత్యేక నిఘా - భూమి పూజ నిర్వహించిన జిల్లా ఎస్పీ

పుట్టపర్తి, అక్టోబర్ 12, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని పుట్టపర్తిలో భద్రతను కట్టుదిట్టం చేస్తూ 216 కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు, అధునాతన సీసీ కెమెరాలు, డే అండ్ నైట్ విజన్ డ్రోన్లతో భారీ భద్రతా ఏర్పా ట్లు చేయనున్నట్లు జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ వెల్లడించారు. శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సహకారంతో రూ. ఒక కోటి ,39 లక్షలు వ్యయంతో గణేష్ సర్కిల్లో ఆదివారం సిసి కెమెరాల ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఆర్డీవో సువర్ణ పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ పాల్గొన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించిన అనంతరం జిల్లా ఎస్పీ ఎస్ .సతీష్ కుమార్ మీడియా తో మాట్లాడుతూ, దేశ విదేశాల నుంచి భగవాన్ శ్రీ సత్యసాయి జయంత్యుత్సవాలకు వీఐపీలు, వీవీఐపీలు అధిక సంఖ్యలో విచ్చేస్తారని, దాదాపు 10 లక్షల మంది దాకా భక్తులు వేడుకల్లో పాల్గొనే అవకాశం ఉండడంతో పటిష్టమైన భద్రతాపరమైన ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్లు ఎస్పీ గారు వెల్లడించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన తరువాత నవంబర్ 2 నుంచి అందుబాటులోకి తీసుకొస్తా మన్నారు. సత్యసాయి శతజయంతి ఉత్సవాలను దిగ్విజయం చేసే విధంగా ప్రముఖులు, భక్తులకు తగిన భద్రత పరమైన ఏర్పాట్లు చేపడతామన్నారు. ప్రస్తుతం ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నైజేషన్(ఎ ఎన్. పిఆర్) కెమెరాలు 10, స్టాటిక్ కెమెరాలు 169, ఇతర కెమెరాలు 47.. మొత్తం 216 కెమెరాల ను పుట్టపర్తి పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నా మన్నారు. పుట్టపర్తికి వచ్చే ప్రతి రూటు , పట్టణానికి చుట్టుపక్కల పది కిలోమీటర్ల లోపు ఈ కెమెరాలను అమర్చడం జరుగుతుందన్నారు. వీటిని కంట్రోల్ రూమ్ కూడా లింక్ చేయడం జరుగుతుందన్నారు. ఇలాంటి ఏర్పాటు రాష్ట్రంలో ఎక్కడ కూడా ఉండదని, మొదట పుట్టపర్తిలో ఏర్పాటు జరుగు తుందన్నారు. పోలీసు కంట్రోల్ రూమును కూడా అన్ని రకాల ఆధునిక సాంకేతిక సౌకర్యాలతో సిద్ధం చేస్తున్నామన్నారు. నవంబర్ 25 వరకు ఈ సీసీ కెమెరాలు, డ్రోన్లు, 24/7 గంటలు పని చేసేలా నిరంతరం సిబ్బంది పర్యవేక్షిస్తారన్నారు. మున్ముందు కూడా వీటిని ఉపయోగి స్తామన్నారు. భద్రతా పరంగా ఏ చిన్న తప్పిదం కూడా జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామన్నారు. శాంతి భద్రతల పరిరక్షించడంలో డ్రోన్లు సైతం తీసుకొస్తున్నామని, వీటిలో 2 నైట్ విజన్ డ్రోన్లను కూడా వినియోగిస్తున్నట్లు తెలిపారు. వీటిని రాష్ట్రంలో ఏ జిల్లాలో కూడా వినియోగించలేదని ఇది ఒక మైలురాయిగా నిలుస్తుంది అన్నారు. ఈ డ్రోన్లు కోసం దాదాపు రూ. 5 లక్షల వెచ్చించి శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ వారు ఇవ్వడం జరిగిందన్నారు. వీటి సహాయంతో ప్రముఖులు, భక్తులతో పాటు, పట్టణ ప్రజల భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. సాంకేతిక నిఘా విభాగాన్ని పటిష్టం చేసేందుకు సహకరించిన శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్, శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ గారికి ఎస్పీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, నవంబర్ నెలలో జరిగే సత్యసాయి శతజయంతి ఉత్సవాలకు దేశ విదేశీ భక్తులతో పాటు ప్రధాని, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు గవర్నర్లు , విఐపిలు రానున్న నేపథ్యంలో భద్రత దృష్ట్యా సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. పుట్టపర్తి ప్రశాంతతను భద్రతను కాపాడేందుకు ఈ కెమెరాలు చాలా ఉపయోగపడతాయని ఎమ్మెల్యే గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, ట్రస్ట్ సభ్యులు , పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్, సిఐలు శివాంజనేయులు, గోపీనాథ్ రెడ్డి, ఎస్సై లింగన్న, కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

భూమి పూజ నిర్వహిస్తున్న జిల్లా ఎస్పీ, పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఆర్జే రత్నాకర్లు దృశ్యం

పశుపతి నాథ ఆలయాన్ని పర్యాటక ప్రాంత కేంద్రంగా తీర్చిదిద్దుతాం

రాయదుర్గం రూరల్ అక్టోబర్ 12 ప్రభాతవార్త

శృంగేరి విరుపాక్షి మఠం జగద్గురు స్వామీజీతో కలసి ఆలయాన్ని సందర్శి ంచిన ఎమ్మెల్యే లింగాల బండకు ఒక ప్రత్యేక చరిత్ర కలిగి ఉంది దక్షిణ భారతదేశంలో అరుదైన ఆలయంలో ఒకటిగా చెప్పుకోబడే ఆలయాలలో లింగాల బండ పశుపతి నాథఆలయం ఒకటి. ఈ ఆలయంలో నాలుగు ముఖాల కలిగిన నందుల మధ్య శివలింగం ఉంటుంది. ఈ శివాలయం సుమారు 700 సంవత్సరాల నాటి ఆలయంగా నిర్మించబడి ందని పురాణాలు చెబుతున్నాయి. ఇది చోళుల కాలంలో నిర్మించినట్లు దేవాలయ పురావస్తు పరిశోధనలో తేలింది అని చరిత్ర చెబుతోంది. ఇది భారతదేశంలో ఒకటవదని నేపాల్ లో రెండవ పశుపతి నాథ ఆలయాలు ఉన్నాయని చరిత్ర చెబుతోంది.

ఇలాంటి అరుదైన చరిత్ర కలిగినటువంటి ఈ ఆలయాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు ఆదివారం రాయదుర్గం సమీపంలో ఉన్నటువంటి చదం గ్రామం పక్కన కొండపై వెలసిన ఈ ఆలయాన్ని శృంగేరి విరూపాక్షి మఠం జగద్గురు శంకరా చార్య శ్రీ విద్య నరసింహ స్వామీజీ తో కలిసి సందర్శించారు. ఈ ఆలయం లో